102154

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

కిరోసిన్ కొరత: రాష్ట్రఅధికారి బొంబాయి పయనం

హైదరాబాదు. జులై 20

రాష్ట్రానికి కిరసనాయిలును ధారాళంగా సప్లయిచేయుమని ఇండియన్ ఆయిలు కంపెనీఅధిపతుల కోరుటకు రాష్ట్రప్రభుత్వం ఒక ఉన్నతోద్యోగిని బొంబాయి పంపింది.

భారతప్రభుత్వం రష్యానుండి దిగుమతిచేసిన నూనెను పంపిణీ చేయుమని దేశంలోని విదేశీఆయిలు కంపెనీల కోరటం, వారందుకు అంగీకరించకపోవటం, తత్ఫలితంగా దేశంలోనూ, రాష్ట్రంలోనూ కిరసనాయిలు "కరువు" ఏర్పడటం పాఠకులు ఎరిగిన విషయమే.

అగ్ని గుండాలలో రాగిగనుల అన్వేషణ

న్యూఢిల్లీ, జులై 20

ఆంధ్రప్రదేశ్‌లోని అగ్ని గుండాల ప్రాంతములో రాగిగనులకై అన్వేషణ చేపట్టబడినట్లు నేడు ఢిల్లీలో తెలియబరిచారు. బిహార్, రాజస్థానుల్లోని మరో 7 స్థలాల్లోకూడా రాగిగనులు వెలికితీయాలని తలపెట్టారు. నాల్గో ప్రణాళికావసరాలకై ఈఅన్వేషణ మొదలైంది. ప్రతియేటా భారత దేశం 20 కోట్ల విలువగల రాగిఖనిజాన్ని దిగుమతిచేసుకుంటున్నది. బీహార్, కోలిహాన్, రభా రాగిగనుల విస్తరణకు కూడ పథకాలు తయారయ్యాయి.

మూడో ప్రణాళికలో 180 వేల టన్నుల రాగిఅవసరం కాగా 1971 నాటికి ఈ డిమాండు 2 న్నర లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనా వేశారు.

సంపుటి 18 సంచిక 191 | హైద్రాబాదు బుధవారం 21 జులై 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి నెం. H 92

పూర్తిప్రభుత్వఖర్చుతో నే గ్రామీణనీటిసప్లయిపథకాలనిర్వహణ



రామగుండంలో జవహర్లాల్ నెహ్రూ ధర్మల్ కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 19 న శంకుస్థాపనోత్సవం జరిపినప్పటి దృశ్యాలు. కుడిపైపు చిత్రములో నాదాయి రాయి ఇరుప్రక్కల ముఖ్యమంత్రి, డా॥ జయంతిధర్మతేజఉన్నారు. పబ్లిక్ వర్క్స్‌మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి, జపాన్‌లోని మిసుబుషీసంస్థ ప్రతినిధి డా॥ కోజా, ఎలక్ట్రిసిటీబోర్డు చైర్మన్ శ్రీ కె. వి. నరసింగరావు కూడా కలరు.

రామగుండంప్రాంత పారిశ్రామిక మహోదయానికి నాంది

జవహర్లాల్ నెహ్రూ ధర్మల్ కేంద్రానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన

(మా విలేఖరి)

రామగుండం, జులై 20

"ప్రపంచంలో ఎన్నికైన పెద్ద పారిశ్రామిక కేంద్రంగా రామగుండం–కొత్తగూడెం ప్రాంతాన్ని అభివృద్ధిపరుచుకోడానికి వీలైన అశేషజలసంపద, మేలైనబొగ్గు. విశాలప్రదేశం, యితర సౌకర్యాలు సహజంగా రాష్ట్రంలో ఉన్నాయి. అన్నపూర్ణగా మనరాష్ట్రము ప్రసిద్ధికెక్కినా తగినంత విద్యుదుత్పాదన లేనందున పారిశ్రామికంగా వెనుకబడాల్సివస్తున్నది. సామాన్యుని జీవనస్థాయి పెంచేందుకు ఇతోధిక ఉపాధికల్పనకు విద్యుత్పత్తి ముఖ్యం. విద్యుదుత్పత్తి ఈనాటి మన ప్రధానకర్తవ్యం" అని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్నఉదయం ఇక్కడ జవహర్లాల్ నెహ్రూ ధర్మల్ కేంద్రానికిపునాదిరాయివేస్తూ ఉద్ఘాటించారు.

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధికి తెచ్చే కుతూహలంతో డా॥ జయంతి ధర్మతేజ స్థాపిస్తున్న అనేక పరిశ్రమల్లో ఒకటిగా 19కోట్ల వ్యయముతో ఏర్పాటవుతున్న జవహర్లాల్ నెహ్రూ ధర్మల్ కేంద్రం శంకుస్థాపనకై మొట్టమొదటిసారిగా ఇక్కడికి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డికి ఘనస్వాగతంఇవ్వబడింది. రామగుండంలో పనిచేస్తున్న 32 మెగావాట్ల ధర్మల్ కేంద్రము దాటినతర్వాత డా॥ తేజ నిర్మించనున్న 200 మెగావాట్ల ధర్మల్ కేంద్రంస్థలంఉంది. ఈ ప్రాంతంలోనే మరో 62 మెగావాట్ల ధర్మల్ కేంద్రాన్ని రాష్ట్రం ఏర్పాటుచేయబోతున్నదికూడా.

డా॥ తేజ స్వాగతోపన్యాసం

డా॥ జయంతి ధర్మతేజ స్వాగతోపన్యాసమిస్తూ రామగుండం ప్రాంతములో 7 సంవత్సరాల్లో 8500 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగలుగుతామనీ ఇక్కడ 10 వేల చదరపు మైళ్ళ ప్రాంతం పారిశ్రామిక క్షేత్రముగా రూపొంది ప్రపంచంలోనే పెద్ద పారిశ్రామిక కేంద్రం కాగలఅవకాశమున్నదనీ వివరించారు. తాను ప్రారంభిస్తున్న ధర్మల్ కేంద్రంపని మూడేళ్ళలో పూర్తిఅవుతుందనీ 30 నెలల్లో తొలిదశ పూర్తిచేయగలమనీ డా॥ తేజ చెప్పారు. జపాన్‌లోని మిసుబిషీ సంస్థ ఈప్రాజెక్టుకు యంత్రాలు, విదేశీ మారక ద్రవ్యం అందజేస్తుంది. జపాన్ ప్రజలు కూడా మనవలె విద్యాంవాడివారే. ఆక్కడిప్రతి రైతూ యాంత్రిక వ్యవసాయానికి అలవడ్డాడు. జపాన్‌లో 35 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి పాగిచబడుతున్నది. జపాన్– భారత దేశాలకు సాంస్కృతిక సాన్నిహిత్యం కూడా ఉంది. జపాన్‌లోఉన్న రెండు లిపుల్లో ఒకలిపి మన సంస్కృతభాషనుండే ఉత్పన్నమైంది. సుహృద్భావముతో జపాన్ మన ఈప్రాజెక్టులకు తోడ్పడుతున్నందుకు ధన్యవాదాలర్పిస్తున్నాను అని డా॥ తేజ తమ ప్రసంగములో తెలిపారు. ఇప్పుడు ఒరిస్సా రాష్ట్రంలోచేర్చినా మునుపటి తెలుగు ప్రాంతం బరంపురంలో పుట్టినందున ఆంధ్ర రాష్ట్రాభివృద్ధిని కాంక్షించి ఇక్కడి ప్రాజెక్టుతలపెట్టానని ధాన్యోత్పత్తి ద్వారా మనం సాధించే ఆదాయాన్ని విద్యారంగంలోనే కాక పారిశ్రామిక రంగములోకూడా వెచ్చించాలనీ మన జలవిద్యుత్పథకాలు చాలనందున ధర్మల్ పథకాలు అవసరమౌతున్నాయనీ డా॥ ధర్మతేజ చెప్పారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ కె.వి.నరసింగరావు ప్రాజెక్టు వివరాలు అందజేశారు. అనంతరము వేదోక్త విధిని పూజాదికాలు జరిగి ముఖ్యమంత్రి జవహర్లాల్ నెహ్రూ ధర్మల్ కేంద్రానికి శంకుస్థాపనజరిపారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి రాష్ట్రావసరాలనుగుర్తించి సొంతంగా పెట్టుబడిపెట్టి అభిమానముతో సుహృద్భావంతో డా॥ తేజ ఈ ప్రాజెక్టు ప్రారంభిస్తున్నందుకు ధన్యవాదాలర్పించారు. రామగుండం ప్రాంతం అభివృద్ధి చెందుతుందంటూ శాంతిశీకుల నిమిత్తం కేంద్రప్రభుత్వము ఈ ప్రాంతంలో ఒక వస్త్రాలమిల్లుకు ఉద్దేశిస్తున్నట్లు కూడా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. వ్యవసాయోత్పత్తుల్లో మనరాష్ట్రానిదే ముందంజ. అయినా ఇంకా శ్రమించి దేశానికి తిండిపెట్టాలి దానితోపాటు పరిశ్రమల్ని పెంచుకొని మనము తిండితినాలి. అందుకై విద్యుచ్ఛక్తి ముఖ్యం. నాల్గయిదేళ్ళురాష్ట్రములో పారిశ్రామిక ప్రశాంతికూడా అవసరం. తగాదాలు, నినాదాలవల్ల అభివృద్ధి సాధ్యంకాదు. సంపదపెంచాలి, దాన్ని సరిగా పంచుకోవాలి. పనివారి కోర్కెల్ని ప్రభుత్వం ఎప్పుడూ బలపరుస్తుంది. అయితే ప్రశాంతతను పోషించి క్రమశిక్షణతోమెలిగి పనివారు సహజసంపత్తుల్ని ప్రజోపయోగానికి తెచ్చి రాష్ట్ర ప్రజాజీవితాన్ని అభివృద్ధి పరచాలిఅని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

మినుబుషీసంస్థ తరఫున డా॥ కోజాను సుహృద్భావం ప్రకటించారు

శ్రీ ఎ. సి. అభ్యర్థన

సభకు అధ్యక్షత వహించిన పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి రాష్ట్రావసరాల్ని గమనించిమరో ధర్మల్ కేంద్రాన్నికూడా రాష్ట్రంలో నిర్మించి తాను ఉత్పత్తిచేయదలిచే విద్యుత్తును 500 మెగావాట్లవరకూ పెంచే యోచన చేయాల్సిందిగా డా॥ ధర్మతేజను అభ్యర్థించారు. మన విద్యుత్పథకాలకు అన్నీ ఆటంకాలే. సీలేరు విషయంలో ఒరిస్సాతో పరిష్కారం చేసుకొన్నాం. శ్రీశైలము ప్రాజెక్టుకు ఇంకా మహారాష్ట్ర అడ్డంకిఉంది. మధ్యాసు నైనేలీప్రాజెక్టు ఉత్పత్తిలోను మన రాష్ట్రానికిపనీ వాటా ఉండేట్లులేదు. మనం ధాన్యోత్పత్తిచేసి ఇతరరాష్ట్రాలకు పంపుతున్నట్లు పొరుగురాష్ట్రాలకూడా మనకు సాయపడడం మంచిదిఅని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

రామగుండం ప్రాంతం అభివృద్ధికి నైజాం ప్రభుత్వహయాంలో నమ్మగమైన బ్లూప్రింట్లు తయారయ్యాయి. ఇప్పుడవి ఏమైనాయో తెలియడములేదు. వాటికిని వెతికించి చేతికిచ్చుకోడంకూడా ముఖ్యమని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు. ప్రస్తుతం డివిడెండ్లు రాకున్నప్పటికీ రాష్ట్రాభివృద్ధిని ముందుతరాలవారి ప్రగతినికోరి ప్రజలు పరిశ్రమల్లో పెట్టుబడి పెట్టాల్సిందిగా మంత్రి శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. హనుమంతరావు ధన్యవాదాలు తెలిపారు. సమావేశానంతరము ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్స్ మంత్రి తదితరులు గోదావరీ నదితీరాన్ని బొగ్గుగనుల్ని సందర్శించివచ్చారు

గ్రంథాలయాల చట్టం సవరణావశ్యకత

రాష్ట్ర సాంస్కృతిక శాఖ కవి సన్మానసభలో మంత్రి శ్రీ అప్పారావు సూచన

(మా విలేఖరి)

హైదరాబాద్, జులై 20

ఉత్తమ గ్రంథ ప్రకటనశాలలు కల్పించేందుకు గ్రంథాలయాల చట్టాన్ని సవరించాల్సిన అవశ్యకతను రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు వ్యక్తము చేశారు.

రాష్ట్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన ఈ మధ్య రవీంద్ర భారతిలో జరిగిన స్వీయ కవితా పఠన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు గ్రంథాలయాలకు ఇచ్చే గ్రాంట్లలో కొంత భాగాన్ని ఉత్తమ గ్రంథాలకొనుగోలుకు నిబంధించేట్లుగా చట్టాన్ని సవరించాలని కోరారు. ప్రజలు చదువుతున్న గ్రంథాలే తెప్పిస్తున్నామంటూ గ్రంథాలయాలలో ఎక్కువ శాతం జారు సాహిత్యం చేర్చడం జరుగుతున్నదనీ ఉత్తమ గ్రంథాలను గ్రంథాలయాలలో చేర్చి ప్రజలకు అభిరుచి కన్పించడం అవసరమనీ శ్రీ అప్పారావు అన్నారు.

రాష్ట్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఉత్తమ రచయితలను, కళాకారులను సత్కరించేందుకు ఉద్దేశిస్తున్న కార్యక్రమం కింద నేడు తొలిగా శ్రీ ముదిగొండ వీరభద్ర మూర్తి కావ్య పఠన సమావేశం ఏర్పాటైంది. మంత్రి శ్రీ అప్పారావు శ్రీ వీరభద్ర మూర్తికి రు. 116 లు, దుశ్శాలువ ఇచ్చి సత్కరించారు.

8500 టెలిప్రింటర్ల ఉత్పత్తి

నాలుగవప్రణాళికాంతానికి లక్ష్యం

కలకత్తా, జులై 20

ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ "హిందూస్థాన్ టెలిప్రింటర్సు లిమిటెడ్" నాలుగవ ప్రణాళికాంతానికి 8500 టెలిప్రింటర్లను ఉత్పత్తి చేయగలదని భారత ప్రభుత్వ ఉపమంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా వెల్లడించారు.

అఖిల భారత తంతిశాఖ మూడవ తరగతి ఉద్యోగుల సభలో మాట్లాడుతూ మంత్రి మదాసులోని ఫ్యాక్టరీ సాలుకు 18 వందల టెలిప్రింటర్లను ఉత్పత్తి చేస్తున్నదని ఈ సంవత్సరం ఉత్పత్తిని 27 వందలకు పెంచాలని నిర్ణయించబడిందని వెల్లడించారు.

రొట్టెరూపంలో భగవంతుడు

న్యూఢిల్లీ, జులై 20

పాట్నా నుండి ప్రధాని శాస్త్రికి కేంద్ర మంత్రి సత్యనారాయణసిన్హా ట్రంక్ డయలింగ్ లింక్‌లో మాట్లాడినప్పుడు పాట్నా ప్రజలు ఈసౌకర్యంతో తృప్తిపడటంలేదని వారికి ఆహారము కావాలని భగవంతుడు వారిముందు ప్రత్యక్షం కాదలచిన ఆహారం (రొట్టె) రూపంలో ప్రత్యక్షం కమ్మనే కోరుకొంటారని తెలిపారు.

3కోట్ల వ్యయంతో 425 స్కీములు చేపట్టేందుకు మంత్రి మండలి నిర్ణయం

ఉదయపూర్‌లో పోలీసుల కాల్పులు

ఒకనిమృతి, 7 గురికి గాయాలు

జయపూర్, జులై 20

మొన్న ఉదయపూర్ నగరములో ఉద్రిక్తులైన ప్రజామూకలు ఇళ్ళకు నిప్పంటించి, దోపిడి సాగిస్తున్నప్పుడు పోలీసులు కాల్పులు జరిపారు. ఫలితముగా ఒకడు మరణించగా 7 గురికి తీవ్రగాయాలు తగిలాయి. అంతకు పూర్వమే ఆగుంపు ఒకవ్యక్తిని చంపివేసిందని అధికారవార్త తెలుపుతూవుంది.

ఒకేకులానికి చెందిన ఇద్దరువ్యక్తులు తమ ఇళ్ళమధ్యనున్న ఒకగోడను మరమ్మతు చేసేవిషయంలో తగాదావడి ఘర్షణపడ్డారని, అక్కడికిచేరిన ప్రజలు మూకమ్మడిగా ఘర్షణలో పాల్గొనే సరికి పోలీసులువచ్చి చెదరగొట్టడానికి ప్రయత్నించారు. గుంపు పోలీసులపై రాళ్ళు రువ్వింది. ఎంతోమంది పోలీసులు గాయపడ్డారని, ఒక డిప్యూటీ పోలీసు సూపర్నెంటుకూడా తీవ్రముగా గాయపడ్డాడని అధికారరీత్యా ప్రకటించబడింది.

ఆతర్వాత నగర మ్యాజిస్ట్రేటు గుంపును చెదిరిపోవలసిందని చెప్పినా వినలేదు. లాఠిచార్జీ జరిగినా ప్రయోజనము లేకపోయింది. మ్యాజిస్ట్రేటు కూడా గాయాలకు గురైనాడు. దాంతోపోలీసులుకాల్పులుసాగించారు ఆతర్వాతకర్ఫ్యూ విధించబడింది. నిన్న 2 గంటలపాటు మాత్రమే కర్ఫ్యూను సడలించారు. నిన్నఉదయం పోలీసులు మూకలో పాల్గొన్న 21 మందిని అరెస్టు చేశారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో వుందని పోలీసులు తెలుపుతున్నారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నిన్న విమానంలో వెడుతు సంగాకార్ దగ్గర ఆగారు. ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా వారికి ఉదయపూర్ అల్లరుల పై వివరాలు తెప్పారు.

31 మున్సిపాల్టీల్లో ఆగస్టు-సెప్టెంబరుల్లో ఎన్నికలు

హైదరాబాద్, జులై 20

గ్రామాల్లో మంచినీటి సప్లయి పథకాలకు ప్రభుత్వం ఇచ్చేమొత్తానికి సరిపడేధనం ప్రజలుకూడా విరాళాలుగా ఇవ్వాలన్న నిబంధనను రద్దుపరుస్తూ నేడు రాష్ట్రమంత్రిమండలి నిర్ణయించింది. ప్రత్యేక సిబ్బందిద్వారా సర్వేచేయించబడి ఉన్న 425 గ్రామీణ నీటి సప్లయి పథకాల్ని మూడుకోట్ల వ్యయంతో ప్రభుత్వమేచేపట్టడానికి కూడా నేడు నిర్ణయించబడింది.

నేడు రాష్ట్ర మంత్రిమండలి సమావేశమై ప్రస్తుతం స్పెషలాఫీసర్ల అధీనములోనడుస్తున్న 31 మున్సిపాల్టీలకు కొత్త చట్టంప్రకారం ఆగస్టు-సెప్టెంబరు మాసాల్లో ఎన్నికలు జరిపించాలని కూడా నిర్ధారించింది. ఈమున్సిపాల్టీలు అక్టోబరు 1 నుండి పని ప్రారంభించాలని కూడా తేల్పబడింది. ఈనిర్ణయాల ప్రకారం ఎన్నికలు జరుగగల మున్సిపాలిటీలు ఇవి:

కర్నూలు, ఆదోని, నంద్యాల, అనంతపూర్, తాడిపత్రి, హిందూపూర్, గుంతకల్లు, పొద్దుటూరు, కడప చిత్తూరు, నెల్లూరు, గూడూరు, ఒంగోలు, బాపట్ల, నరసరావుపేట, తెనాలి, చీరాల, మచిలీపట్నం, గుడివాడ, ఏలూరు, పాలకొల్లు, కాకినాడ, రాజమండ్రి, అమలాపురము, పెద్దాపురం, విజయనగరం, అనకాపల్లి, శ్రీకాకుళం, మండపేట, భీమునిపట్నం, సాలూరు.

జులై 26న రాష్ట్రఉభయ శాసన సభల సంయుక్త సమావేశాన్ని గవర్నర్ ప్రారంభిస్తూ కావించే ప్రసంగపాఠాన్ని మంత్రి మండలి నేడు పరిశీలించింది.

నిజాం చక్కెరఫ్యాక్టరీకి 4.25 కోట్ల పరపతి సహాయాన్ని తిరిగి మంజూరుచేస్తూకూడా నేడు రాష్ట్రమంత్రి వర్గం ఆమోదించింది.

రాష్ట్రఎండోమెంట్ల నిబంధనల్ని పరిశీలించారుకూడా. జుడిషియరీ నుండి లేక ఇతరశాఖలనుండి కూడా కమీషనర్లను జాయింట్ కమీషనర్లను నియమించాలని నిర్ణయించబడి ఈ సూచనతో ఎండోమెంట్లబిల్లు శాసన సభ ముందుకు తేవాలని మంత్రిమండలి తలపెట్టింది.

.....

ప్రత్యేక ఆహారమండలముగా ఆంధ్ర ప్రదేశ్

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన

హైదరాబాదు జులై 20

ప్రస్తుతం దేశాలలో ఉన్న ఆహార మండలాల విభజన యథాతథంగా ఉండాలని ఆంధ్రప్రదేశు ప్రభుత్వం కోరబోతున్నది.

ఆహార పదార్థాల రవాణా నిమిత్తం మనరాష్ట్రాన్ని ప్రత్యేకమండలంగా నిర్ణయించిన విషయం పాఠకులు ఎరిగిన విషయమే.

ఎ.ఐ.సి.సి. సమావేశం జరగటానికి ముందు జరుగనున్న రాష్ట్ర ఆహార మంత్రుల సమావేశాలలో ఈ విషయం చర్చకు వస్తుంది. అపుడు రాష్ట్ర ప్రభుత్వం తన సూచనను ప్రతిపాదిస్తుంది.

ఢిల్లీ-పాట్నా ట్రంక్ డయలింగ్ లింక్

ప్రధాని శాస్త్రిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 20

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేటి ఉదయం పాట్నా-ఢిల్లీ ట్రంక్ డయలింగ్ లింక్ పద్ధతికి ప్రారంభోత్సవం చేశారు. తొమ్మిది డిజిట్ల నెంబరును కలిపి పాట్నాలో ఉన్న కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హాతో మాట్లాడారు. బిహార్ ముఖ్యమంత్రి కె. బి. సాహే పాట్నా నుండి డయల్ చేసి తర్వాత మాట్లాడారు.

పెషావర్‌లోని అమెరికన్ అధ్యాపకుల ఉద్వాసన

కరాచి, జులై 20

పెషావర్ యూనివర్సిటీలోని అమెరికన్ అధ్యాపకులందరూ ఉద్యోగాలనుండి తొలగింపబడినారని ఈ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు చౌదరి మహ్మదలీ నేడు తెలిపారు.

ఈ అధ్యాపకులు విద్యార్థులకు బోధించడంకన్నా తమ సంస్కృతిని వారిపై రుద్దడానికే ఎక్కువకాలాన్ని వినియోగిస్తున్నారని ఈతను ఆరోపించాడు.

.....

ఈసారి కూడా శబరకాంతా నియోజకవర్గం నుండే శ్రీ నందా పోటీ

అహ్మదాబాద్, జులై 20

1967 జనరల్ ఎన్నికల్లో తాను మరే రాష్ట్రం నుండికాక గుజరాత్‌లోని శబరకాంతా నియోజక వర్గము నుండే పోటీ చేస్తానని ఇక్కడికి వచ్చిన కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా తెలిపారు.

ఢిల్లీకి మీర్జాఅఫ్జల్ బేగ్ తరలింపు

న్యూఢిల్లీ, జులై 20

మేకబ్బుల్లాతోపాటు భారతరక్షణ నిబంధనల కింద ఉదకమండలంలో నిర్బంధింపబడిన మీర్జా అఫ్జల్ బేగ్‌ను యీ సాయింత్రవిమానంలో ఇక్కడికితెచ్చారు ఆతనినిచికిత్సకై ఆలిండియా మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్‌లో చేర్చారు.

పోలీస్ లాకప్‌లో ఆత్మహత్య

హైదరాబాద్, జులై 20

దొంగతనం కేసులో ఒకవ్యక్తిని తెచ్చి పోలీస్ లాకప్‌లో ఉంచగా ఆతను రెండుగంటలలోగా తన ధోవతితో ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గుంటూరుజిల్లా ఒంగోలులో గతవారం ఈ సంఘటన జరిగింది.

విషాన్నంవల్ల ఒకనిమృతి ఐదుగురికి విపత్కర స్థితి

విషాన్నం తినడంవల్ల ఒక కుటుంబములోని ఒకవ్యక్తి మరణించాడు. మరో ఐదుగురు కుటుంబ సభ్యులు తెనాలిఆసుపత్రిలోఆందోళన కరపరిస్థితిలో ఉన్నారని గుంటూరుజిల్లా తెనాలి నుండి అందినసమాచారంవల్ల తెలుస్తున్నది.

బస్సు బోల్తాపడి 15 మందికి గాయాలు

శ్రీకాకుళంజిల్లా మిలిజాపుత్తి గ్రామంవద్ద ప్రయివేటుబస్సు ఒకటి తలకిందులయినందువల్ల పదిహేను మంది గాయపడ్డారు. వీరిలో ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలినవి. గాయపడినవారు ఆస్పత్రిలో చేర్చబడినారు.

ఆర్థిక మంత్రిపై బేరియం కెమికల్సు రిట్

కొత్తఢిల్లీ, జులై 20

భారత ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆరోపణలు కొన్ని అనుచితములని, వారికి వ్యతిరేకంగా "బేరియం కెమికల్సు" అన్నవ్యాపార సంస్థ పంజాబు హైకోర్టులో "రిట్" వేసింది. ఈ వ్యాపార సంస్థ రిజిస్టర్డు కార్యాలయం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది.

ఈకేసులో మంత్రిపక్షాన అటార్నీ-జనరల్ సి.కె. దఫ్తరీ, కంపెనీ పక్షాన శ్రీ వి. యస్. ఆర్. చారి వాదిస్తున్నారు.

రష్యా నుండి సహాయానికి పాకిస్తాన్ ప్రయత్నం

కరాచి, జులై 20

పాకిస్తాన్ మూడవ ప్రణాళిక అనులుకయి రష్యానుండిఆర్థికసహాయాన్ని అర్థించుటకు అవామీ పార్టీనాయకుడు మౌలానా అబ్దుల్ హమీద్ ఖాన్ భాషానీ త్వరలో మాస్కోకు వెళ్ళనున్నాడని తెలుస్తున్నది.

డాకర్, జులై 20

పోర్చుగీస్ ఆక్రమణలోగల దక్షిణ గినియాలో తిరుగుబాటు దారులకు పోర్చుగీస్ సైనికులకు జరిగిన ఘర్షణలో 52 మంది పోర్చుగీస్ సైనికులు నిహతులయినారు. చనిపోయిన ఈ సైనికులలో ఇద్దరు ఆఫీసర్లు కలరు.

వస్త్రములకు డ్రైక్లీనింగ్ మంచిది

ధరించుటలో వస్త్రానికి ఏవిధమైన మరకలు, గ్రీస్ వంటి వాటిని పోగొట్టుటకు

మీవస్త్రములను మా 14 బ్రాంచీలలో దేనికైన పంపించండి.

Fashions
ELECTRIC DRY-CLEANERS
(A. A) (Regd)

కరెంటుకోతవల్ల సిమెంటు ఉత్పత్తి తగ్గుదల

విద్యుచ్ఛక్తి బోర్డు సమావేశాలలో చర్చకు వచ్చే సూచన

హైదరాబాద్, జులై 20

తుంగభద్ర నుండి, రాష్ట్రంలో రెండవ పంటకు నీటిని వాడుకొన్నందుకు, మన రాష్ట్ర ప్రభుత్వం మైసూరుకు 21 మెగావాట్ల విద్యుత్‌ను ఇవ్వటానికి ఒప్పుకొన్నది. ఈ ఒప్పందంవల్ల రాష్ట్ర పరిశ్రమలకు చాలా నష్టం జరిగినట్లు విశ్వసనీయంగా తెలియవస్తున్నది.

మైసూరుకు 21 మెగావాట్ల విద్యుత్ ఇవ్వటం చేత మన రాష్ట్ర పరిశ్రమల ఉత్పత్తి కుంటు బడింది. ముఖ్యంగా సిమెంటు పరిశ్రమలో ఉత్పత్తి నాల్గవ వంతుకు పడిపోయింది.

అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంతో అవసరమైన సిమెంటు ఉత్పత్తి తగ్గటం జాతీయ శ్రేయస్సుకే భంగకరం. దీని ప్రాధాన్యాన్ని గుర్తించే, విద్యుచ్ఛక్తి వాడకం కోరతను, మదరాసు ప్రభుత్వం సిమెంటు పరిశ్రమలకు వర్తింపచేయలేదు. ఇటువంటి మినహాయింపు రాష్ట్రంలోని సిమెంటు పరిశ్రమకు ఇస్తే, మిగిలిన పరిశ్రమల వారూ, తమవి జాతీయ ఆర్థికాభివృద్ధికి అత్యవసరమైన పరిశ్రమలేనని, తమకూ అట్టి మినహాయింపు వర్తింపచేయాలని వాదిస్తారనిభయపడి, రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ ఇట్టి చర్యను తీసికొనలేదు.

విద్యుత్ సరఫరా కోతవల్ల కేవలం రెండు సిమెంటు ఫ్యాక్టరీలలో దినపు ఉత్పత్తిలో 500 టన్నులు తగ్గిపోయిందని తెలుస్తున్నది.

ఈ నెల 22వ తేదీన జరుగనున్న రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు సమావేశాలలో ఈ విషయాలు చర్చకు వస్తాయని, విద్యుత్ సరఫరా కోతను తొలగించటానికి చర్యలు తీసికోబడతాయని తెలియ వస్తున్నది.

.....

బొంబాయిలో మళ్ళీ కుంభవృష్టి

బొంబాయి, జులై 20

మొన్న సోమవారము ఉదయము బొంబాయిలో మళ్ళీ వానలు ఉధృతంగా కురిశాయి రెండు రోజులపాటు తెరిపి ఇచ్చిన తర్వాత వాన కుండపోతగాకురిసి పల్లపు ప్రాంతాలను ముంచివేసిందని, విమానాలు ఆగిపోవలసివచ్చిందని వివరాలు తెలుపుతున్నాయి. రైళ్లు, బస్సులుమామూలుగానే నడిచాయి.

నాలుగు గంటలపాటు ధారధారగా కురిసినవాన గురువారం వానలతరువాత నగరములో మూడుఅడుగుల ఎత్తున పడిందని తెలుస్తున్నది. విమాన సర్వీసులు ఆగిపోవలసివచ్చింది. న్యూయార్క్‌పోయే విమానాలను, ఇంకా ఇతర విమానాలను కూడా ఆపివేస్తారు.

మినర్వా - సికింద్రాబాద్
నేడు, రేపు ఉ॥ 11-0 గం.
ప్రత్యేక ఆటలు:
ఎ. వి. ఎమ్. ప్రొడక్షన్స్:
భూకైలాస్
(తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు.

అంజలి-సికింద్రాబాద్
ప్రతిరోజు ఉ॥ 10-30కు
ప్రత్యేక ఆట:
శ్రీగౌరీ మాహాత్మ్యం
(తెలుగు)
తా: ఎన్. టి. రామారావు, రేలంగి, ముక్కామల, శ్రీరంజని.
రేట్లు: 60 పైసలు, రు. 1-20, రు. 1-60, రు. 2-50.

నేడే చూడండి:
విజయ ప్రొడక్షన్స్:
పాతాళభైరవి
తెలుగు కొత్త ప్రింటు
తా: ఎన్. టి. రామారావు, మాలతి, ఎస్. వి. రంగారావు, రేలంగి, పద్మనాభం, సి. ఎస్. ఆర్.
మనోహర్-సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30

2 వ వారం
డి. వి. ఎస్. ప్రొడక్షన్స్:
మంగమ్మ శపథం
తా॥ ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ,
షీష్‌మహల్
ఆమీర్‌పేట్
ఆటలు: 6-00, 9-30
—ఉషా ఫిలిమ్స్ రిలీజ్

14 సంయుక్త వారం


తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, బి. సరోజాదేవి, గిరిజ, రాజశ్రీ, కాంతారావు, పద్మనాభం.
సాగర్ ప్యారడైజ్
(హైదరాబాద్) (సికింద్రాబాద్)
రోజు 3ఆటలు: 2-30. 6-00, 9-30
మరియు రామా సుందర్
వరంగల్ ఖమ్మంమెట్
రేపటి నుండి
రాహత్-ముషీరాబాద్
జులై 23 నుండి
సత్యటాకీస్-అల్వాల్

రాకపోకలు

ముఖ్యమంత్రి బెంగుళూరు సందర్శన

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి 22 న విమానంలో బెంగుళూరుకు బయలుదేరివెళ్ళి అక్కడ ఆహార విషయిక సమావేశంలో పాల్గొని తిరిగి 25 వ తేదీన రాజధానికి చేరుకుంటారు

కేంద్ర డిప్యూటీ మంత్రి హైదరాబాదు రాక

కేంద్ర విద్యుచ్ఛక్తి, నీటి పారుదల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా 22 వ తేదీ ఉదయం 9-05 గంటలకు విమానములో బొంబాయి నుండి ఇచ్చటకు వస్తారు. ఆదేరోజు ఉదయం 10 గంటలకుకారులో తుంగభద్రకు బయలు దేరుతారు. హైదరాబాదులో ఉండేసమయంలో వీరికి లేక్ వ్యూ అతిథి గృహంలో విందు ఏర్పాటు చేయబడుతుంది.

చాంద్ర విశ్వావసు సం॥
ఆషాఢ కృష్ణ సప్తమి ఉ 11-18
రేవతి ప 1-24 వర్జ్యం లేదు
[శాలివాహన శకము: 30-4-1887]
21-7-1965 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

21 జులై 1965 బుధవారం

పంచాయత్ రాజ్ సంస్థలు-ఆర్థిక అభివృద్ధి

—o—

గ్రామీణ ప్రాంతాలయందు నివసించుచున్న ప్రజల అవసరాలను తీర్చడానికిగాను పంచాయత్‌రాజ్ సంస్థలు అన్నివనరులను కేంద్రీకరించవలెనని, ప్రభుత్వము రూపొందించుచున్న వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు ప్రయోజనము పొందడానికిగూడ పంచాయత్ రాజ్‌సంస్థలు కృషి చేయవలెనని కేంద్ర ప్రభుత్వ సమాజ వికాస శాఖామంత్రి శ్రీ యస్. కె. డే మొన్న హైదరాబాద్ నగరంలో జరిగిన జిల్లా కలెక్టర్ల, జిల్లా పరిషత్తుల అధ్యక్షుల సమావేశములో మాట్లాడుచు ఉద్బోధించినారు. మన రాష్ట్రములోని జిల్లా కలెక్టర్ల, జిల్లాపరిషత్తుల అధ్యక్షులసమావేశములో ప్రసంగించుచు మొన్న కేంద్రప్రభుత్వసమాజవికాసశాఖ మంత్రి పంచాయత్‌రాజ్‌సంస్థల బాధ్యతలనుగూర్చి చెప్పిన విషయాలు పంచాయత్‌రాజ్ వ్యవస్థతో సంబంధము గలవారందరును జాగ్రత్తగా గమనించవలసి యున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా పరిషత్తులు కొన్ని పరిపాలనా సంబంధమైన లోపాల వలన తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేకపోవుచున్నప్పటికిని పంచాయతీ సమితులు మాత్రము సంతృప్తికరముగా పనిచేయుచున్నవని శ్రీ యస్. కె. డే మొన్నటి సమావేశములో వెల్లడించినారు. జిల్లా పరిషత్తుల విధి నిర్వహణకు అడ్డంకిగా నున్న పరిపాలనా సంబంధమైన లోపాలు పరిపాలనా సంస్కరణల సంఘము సూచనలవలన తొలగిపోగలవన్ కొద్దిరోజులకిందట మన రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రిగారు తెలిపియున్నారు. జిల్లా పరిషత్తుల సక్రమ కార్యనిర్వహణకు అవరోధముగా నున్న పరిపాలనా సంబంధమైన అంశాలు పరిపాలనాసంస్కరణ సంఘము సూచనల వలన తొలగిపోగలవని మేము ఆశించుచున్నాము.

జిల్లా స్థాయిలోనున్న పంచాయత్‌రాజ్ సంస్థల ప్రతినిధులు. జిల్లా ప్రభుత్వోద్యోగులు పరిపాలనారథానికి రెండు చక్రాల వంటివారను విషయము రోజురోజుకు మరుగున పడిపోవుచున్నది; జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల ప్రతినిధులకు, జిల్లాలలోని ప్రభుత్వోద్యోగులకు యెంతమాత్రము పొత్తుకలియదను భావము ప్రబలమగుచున్నది. ఇటువంటి అభిప్రాయాలు ప్రబలడము యెంతమాత్రము సమంజసము కాదు. ఈ విషయాన్నే ప్రస్తావించుచు పంచాయత్‌రాజ్ సంస్థల ప్రతినిధులు. ప్రభుత్వోద్యోగులు ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉండవలెనని. పంచాయత్‌రాజ్ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వోద్యోగుల సమన్వయ సహకారాలమీదనే ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల విజయము ఆధారపడియున్నదని కేంద్రప్రభుత్వ సమాజ వికాస శాఖామంత్రి నొక్కిచెప్పినారు. జిల్లాపరిపాలన సక్రమ నిర్వహణకు, అభివృద్ధి కార్యక్రమాల విజయానికి అధికార అనధికార ప్రతినిధుల మధ్య సామరస్యము సహకారము అత్యవసరమైనవి.

జిల్లా కలెక్టర్లు, జిల్లాపరిషత్తుల అధ్యక్షుల సమావేశములో శ్రీ డే వివరించిన మరొక ముఖ్యమైన అంశము ఆర్థిక అభివృద్ధికి సంబంధించినది. కేవలము ప్రజావసర సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకొరకు డబ్బును ఖర్చు చేయడమే తమ కర్తవ్యమని పంచాయత్‌రాజ్ సంస్థల ప్రతినిధులు భావించరాదు. ఆర్థిక అభివృద్ధిపట్ల పంచాయత్ రాజ్ సంస్థలు యెంతో శ్రద్ధ వహించవలసియున్నది. వ్యావసాయిక ఉత్పత్తుల పెంపుదలకు, గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమలను, చిన్నతరహా పరిశ్రమలను విస్తృతము చేసి దిగుమతుల భారాన్ని తగ్గించడానికి పంచాయత్‌రాజ్ సంస్థలు ప్రముఖమైన పాత్రను నిర్వహించ వీలున్నది. మనకు స్వాతంత్ర్యము లభించిన తరువాత యెన్నడు లేని ఆర్థిక క్లిష్టతను, విదేశీ ద్రవ్య మారకపు కొరతను, అప్పుల భారాన్ని యీరోజు మన దేశము యెదుర్కొంటున్నది. అన్ని రంగాలలోను ఉత్పత్తులను పెంచడ మొక్కటే యీ క్లిష్టతను యెదుర్కొనడానికి ఉత్తమమైన మార్గము ఇదేదృష్టితో యీసంవత్సరాన్ని "వ్యావసాయిక సంవత్సరము" గా పరిగణించవలెనని ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి ప్రతిపాదించినారు. వ్యావసాయిక ఉత్పత్తులను అధికము చేయడమే యీ ప్రతిపాదన పరమార్థము; ఉత్సవాలను చేసి ఉపన్యాసాలను కురిపించడము కాదు. ఈప్రతిపాదన సాఫల్యానికి పంచాయతీరాజ్ సంస్థలు ప్రశంసనీయమైన పాత్రను నిర్వహించగలవని విశ్వసించుచున్నాము.

.....

దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు సింగ్మన్‌రీ మృతి

హోనలూలు(హవాయ్), జులై 20

దక్షిణ కొరియా ప్రథమ అధ్యక్షుడు డా॥ సింగ్మన్‌రీ మొన్న ఇక్కడ అజ్ఞాతంగా చనిపోయాడు. ఆతని వయస్సు 90 సం॥ లు. దక్షిణకొరియాను నిరంకుశంగా పాలించి చివరికి పదవీ భ్రష్టుడై హోనోలూలుకుఅజ్ఞాత వాసంలోకి వెళ్ళవలసి వచ్చింది, ఒక్కప్పుడు మహాదేశ భక్తుడిగా ప్రశంసలు అందుకొన్న రీ చివరికి దిక్కులేని చావు చావ వలసి వచ్చింది.

వృద్ధాప్యంతో పాటు అనారోగ్యం ఆతన్ని కుంగదీసింది. మొన్న స్థానిక నర్సింగ్ హోంలో చికిత్సకై చేరిన తర్వాత కొన్ని గంటలకే మరణించాడు. సింగ్మన్‌రీ విరంకుశ విధానాలను అందరు విమర్శించినా, రెండు కొరియాలను ఏకం చేయాలనే ఆతని చిరకాల వాంఛను, దేశభక్తిని ఎవరూ అనుమానించలేదు.

....—

రాష్ట్ర వైద్య శాఖ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

హైదరాబాద్, జులై 20

రాష్ట్ర వైద్య శాఖ ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం ఇచ్చట జరిగింది, శ్రీటి. అంజయ్య ఎం.ఎల్.ఎ అధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీ జి. వెంకటస్వామి, కె. యం. ఖాన్, గయక్వాడ్, సైరుద్దీన్ తదితర్లు ప్రసంగించారు.

నూతన కార్యవర్గాన్ని కూడా ఈ సమావేశంలో ఎన్నుకొన్నారు.

....—

బి. యిడి. ఉపాధ్యాయులకు వేతనాలు

హైదరాబాద్, జులై 20

ఉపాధ్యాయులుగా పని చేస్తూ, బి. యిడి. ట్రెయినింగుకు పంపినపుడు వారు ట్రెయినింగు పొందే కాలానికి వేతనాలు చెల్లించాలనే సూచనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

"తైచుంగ్ నేటివ్-1" రకంవరి

అధికోత్పత్తికి సాటిలేనిది

మనిలా నుంచి డాక్టర్ గూడూరు వెంకటచలంగారు స్వయంగా ఇండియాకు తీసుకువచ్చిన "తైచుంగ్ నేటివ్-1" రకం వరి పశ్చిమ గోదావరి జిల్లా మార్టేరు, హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ ప్రయోగశాలలో ఎకరానికి 44 బస్తాల దిగుబడి నిచ్చి యావద్భారత దేశానికి ఒక ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పింది. ధాన్యం అధికోత్పత్తి కృషిలో ఈ ప్రయోగం ఆంధ్రప్రదేశ్‌లో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించినట్లు చెప్పవచ్చును.

మనిలాలోని అంతర్జాతీయ ధాన్య పరిశోధనాలయములోని వేలకొలది ధాన్యపు జాతులను పరిశీలించిన తరువాత "తైచుంగ్ నేటివ్-1" రకం మనిలాతో సరియైన వాతావరణ పరిస్థితులు కలిగిన ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో పండించ వచ్చునని డాక్టర్ చలం ఒక నిర్ణయానికి వచ్చారు. దీనికి తోడుగా మనిలాలో అనేక గ్రామాలకు చెందిన రైతులు ఎకరానికి సుమారు 45 బస్తాల వరకూ పండించామని చెప్పడంతోనే మనం కూడా ఆ విధముగా పండించ వచ్చుననేఉత్సాహంతో "తైచుంగ్ నేటివ్-1" రకాన్ని మన దేశానికి తీసుకొని వచ్చారు. విదేశీ మారక ద్రవ్యం లేకపోయినా, ఈ విత్తనాన్ని మన దేశానికి తీసుకొని రావడానికి మనిలాలోని అంతర్జాతీయ ధాన్య పరిశోధనాలయ సంచాలకులు ఎంతో సాయం చేశారు. ఆంధ్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ విశ్వనాథరెడ్డి, ఒరిస్సా ప్రధాన కార్యదర్శి శ్రీ శివరామన్ "తైచుంగ్ నేటివ్-1" రకం పరిశోధనలు విజయవంతము కావడానికి ఎంతో ఉత్సాహంతో సహకరించారు.

అమెరికా, తదితర దేశాలలో వేరుసెనగ పంటకు సంబంధించిన ఒక టన్ను క్లబ్, మొక్కజొన్న అధికోత్పత్తికి మూడు టన్నుల కబ్బు, తదితర స్వచ్ఛంద సంస్థలు గడచిన మూడు దశాబ్దాలుగా గణనీయమైన కృషి చేస్తూ రైతులలో నూతన చైతన్యాన్ని కలిగించాయి. మన దేశంలోకూడా ఇటువంటిక్లబ్‌ల ద్వారా అధికాహారోత్పత్తిని సాధించవలెనే ఉద్దేశంతో విజయవాడలో 'మూడుటన్నుల క్లబ్' స్థాపనకు అతి శీఘ్రముగా ఏర్పాట్లు జరిగాయి.

జూన్ 12 వ తేదీన విజయవాడలో "మూడుటన్నులక్లబ్" కు ప్రారంభోత్సవం జరిగింది. విత్తనాలకు సంబంధించిన సుప్రసిద్ధ అమెరికన్ నిపుణుడు జాన్సన్ డగ్లస్ వంటివారు ఈ క్లబ్ సూచనను కొనియాడారు.

ఈక్లబ్‌ను లాంఛనప్రాయముగా ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ బలరామ రెడ్డి అధికాహారోత్పత్తి కృషిలో ఈ క్లబ్ గణనీయమైన సేవ చేయగలదనే ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. ఈ క్లబ్ స్థాపనకు మూల పురుషులయిన డా॥ గూడూరు వెంకటచలం, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు గారలను అయన అభినందించారు. ఆంధ్రరాష్ట్రంలో 44 లక్షల టన్నుల బియ్యం మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయనీ ఇతర దేశాలతో పోల్చిచూస్తే ఈ ఉత్పత్తి చాలా తక్కువేననీ, "తైచుంగ్ నేటివ్-1"వరి పంటను విరివిగా పండించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు కూడా బాగా ప్రయోజనం కలుగుతుందనీ శ్రీ బలరామరెడ్డి తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

"తైచుంగ్ నేటివ్-1"
ప్రత్యేక లక్షణాలు

1. మొక్కచాలా పొట్టిగా ఉంటుంది. 30, 40 అంగుళాల లోపునే ఉంటుంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మామూలుగా పండించే ధాన్యపుజాతులు 60 నుంచి 70 అంగుళాల వరకూ ఉంటాయి. యెత్త బరువు వేసినా ఈ "తైచుంగ్ నేటివ్-1" మొక్క పడిపోవడమంటూఉండదు. దాదాపు 500 పౌనుల అమోనియా వేసినా నిట్టనిలువుగా నిలబడే ఉంటుంది. రైతులుగడ్డి కోసం ఆశపడకూడదు. దీనివలన గింజే తప్ప గడ్డి ఎక్కువకాదు.

పిండి కొద్దిరొట్టెలన్నట్టుగా ఎంత ఎరువువేస్తే అంత పంటపండుతుంది. ఎకరానికి 600 పౌనుల అమోనియా, 800 పౌనుల సూపర్ ఫాస్ఫేట్, 100 పౌనుల పొటాషు నిరాఖ్యంతరముగా వేయవచ్చును. ఈ ఎరువంతా ఎత్తుగా పెరగడానికి కాకుండా ఎక్కువకాలు వేయడానికేఉపయోగిస్తుంది. రాజేంద్రనగర్‌లో సగటున 50 కాలు వచ్చాయి.

3. అన్ని కాలలకు కంకి ఉంటుంది కంకిలేని కాలలేదు.

4. దీనికి బ్లాస్టు లేక దొమ్మతెగులు లేదు. దీనిచుట్టూ వున్న ఎం. టి. యు. 15 పూర్తిగా దొమ్మతెగులుతో నాశనమైపోయింది.

5. ఆకులు సూటిగా తిన్నగా వుంటాయి, మనదేశవాళీ ఆకులవలె వాలిపోవు. అందుచేత సూర్యరశ్మి రెండువైపులాపడి ఎక్కువ గింజ తయారౌతుంది.

మామూలు జాతులలో కంకి ఎత్తుగా పైకివచ్చి, చాలా పొడవుగావుండి ఎంతో గొప్పగా పండేటట్లు కనపడుతుంది. కాని, తైచుంగ్ నేటివు- 1లో కంకివాలిపోయి, పైన ఆకు దానిని కప్పివేస్తుంది. అందుచేత చాలామందికి ఇదేమి పండుతుందని అనిపిస్తుంది.

6, కంకిలో పొల్లుగింజ వుండదు. దేశవాళీరకాలలో సూటికి 20వంతుల వరకు పొల్లుగింజో, సగంనిండనగింజో వుంటుంది, దీనివలన కూడా రాలుబడి ఎక్కువ అవుతుంది.

7. గింజల బరువు ఎక్కువ, దేశవాళీ 1000 గింజలు 16 లేక 18 గ్రాములువుంటే ఇది 22 లేక 23 గ్రాములవరకూవుంటుంది.

8, వడ్లకు బియ్యం ఎక్కువ అవుతాయి. సూటికి 77 వంతుల బియ్యం అవుతాయని పరిశోధనద్వారా తేలింది.

9. వడ్లలో నీరు చాల తక్కువగా వుంటుంది. అనగా 14 శాతం బదులు 9 శాతం వరకూ తగ్గిపోతుంది. అందుచేత విత్తనాన్ని చాలా కాలంవరకూ నిలవచేయవచ్చును.

10) బియ్యం తెల్లగావుండి బియ్యానికి ఒకటిన్నర రెట్లు అన్నం అవుతుంది.

చెడుగుణాలు

దీనికి "జెక్టిరియల్ బ్లైట్" అనే రోగం రావచ్చును. దీనికి విత్తనముల వంటి వచ్చేరోగ బీజములను నిర్మూలించుటకు గాను సిరిసాన్ మందు కలిపిన నీటిలో విత్తుటకు ముందు- 8గంటల సేపు వరివిత్తనాలను నానబెట్టాలి.

ఎక్కువ ఎరువులు వేయడం వలన వెన్నుపురుగు గాల్‌పై రావచ్చును దీనికి కావలసిన సస్యరక్షణ చర్యలను తీసుకోవాలి.

ప్రస్తుతం "తైచుంగునేటివు-1విత్తనం ఒక్కొక్కరికి 1(పౌనుల వంతున 28మంది రైతులకు సరఫరా చేయబడింది. క్రమంగా ఈ సంఖ్య అనేక రెట్లు పెరుగుతుంది.

ఆసేతు హిమాచల పర్యంతం ఈ కొత్తరకం విత్తనముపై పరిశోధనలు జరుగుతాయి. పదిధరాష్ట్రాలలో పరిశోధనలు జరిపేభూమి విస్తీర్ణం ఈ క్రింది విధముగా నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశు ---- 60 ఎకరాలు
ఒరిస్సా ---- 40 ఎకరాలు
పశ్చిమబెంగాల్ ---- 5 ఎకరాలు
పంజాబ్ ---- 10 ఎకరాలు
ఉత్తరప్రదేశు ---- 10 ఎకరాలు
మధ్యప్రదేశు ---- 30 ఎకరాలు
మద్రాసు --- 12ఎకరాలు
కేరళ — 72 ఎకరాలు

రాబోయే పంట అంతా విత్తనానికే ఉపయోగపడుతుందని ఆశించబడుతూంది. అలా అయితే 40,000 ఎకరాలకి సరిపోయే విత్తనం దాళవాలో రావచ్చును. 1966 సారువా పంటకి కనీసం 10లక్షల ఎకరాలైనా తైచుంగ్ నేటివు-1 విత్తనం క్రింద సాగుకు రావచ్చునని ఆశించబడుతూంది. ఈ అసలు నెర వేరినట్లైతే భారతదేశపు ఆహార సమస్యా పరిష్కారానికి ఒకదారి కనబడుతుంది.

"తైచుంగు నేటివు -1" మీద ఆధారపడి భోపాల్‌లో జరిగిన సస్య వృద్ధికారక మహాసభలో అన్నిరాష్ట్రాలలోనూ ఈ విధమైన టన్నేజి క్లబ్బులను ఏర్పరచడానికి తీర్మానించబడింది.

దీని వ్యాప్తికి అఖిలభారత స్థాయిలో ఒకసంఘం ఏర్పాటు చేయబడుతూంది,

(ఎ.సి.ఎ.ఆర్)

....—

హైదరాబాద్‌లో హిందీ ప్రచారక విద్యాలయం

హైదరాబాదు. జులై 20

దక్షిణభారత హిందీ ప్రచారసభ "ఆంధ్ర" కార్యదర్శి శ్రీ శా. రా. శారంగపాణి గారిట్లు తెలియజేయుచున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ట్రెయినింగ్ పొందని హిందీ ప్రచారకుల అవసరమును దృష్టిలో నుంచుకొని దక్షిణ భారత హిందీ ప్రచారసభ, మద్రాసువారు హైదరాబాదులో ది. ఆగస్టు ఒకటి, 1965 నుండి "ప్రచారక్" ట్రెయింగు తరగతులను నడుప నిశ్చయించినారు. తరగతులు ఉదయం, సాయంత్రములలో రెండు సెక్షనులుగా ఉపాధ్యాయులకు, ఆఫీసులలో ఉద్యోగము చేస్తున్నవారికి వీలుగా ఉండునటుల నడుపబడును. దక్షిణ భారత హిందీ ప్రచారసభవారి రా. భా. ప్రవీణ పరీక్షలోగానీ లేదా దానితో సమానమని గుర్తింపబడిన పరీక్షలలో ఉత్తీర్ణులయినవారు విద్యాలయములో ప్రవేశించుటకు అర్హులు. రా. భా. ప్రవీణ వాత పరీక్షలో ఉత్తీర్ణులైనవారు కూడ దరఖాస్తులు పంపుకొనవచ్చును. దరఖాస్తులుది. 24-7-65 లోగా ఆంధ్రసభ కార్యాలయమునకు చేరులాగున పంపవలెను, ఇతర వివరములు దరఖాస్తు ఫారములు శ్రీ కార్యదర్శి. దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర బైరాగిగూడా, హైదరాబాదు-4కు వ్రాసి గానీలేదా స్వయముగా గానీపొందవచ్చును.

హైదరాబాద్‌లో ఐతిహాసిక గోష్ఠి

మద్రాసు జూలై 20

ప్రఖ్యాత అమెరికన్ చరిత్రకారుడు డాక్టర్ ఎలెన్ నెవిన్సు జూలై 23,24 తేదీలలో హైదరాబాద్‌లోని ఉస్మానియాయూనివర్సిటీ లైబ్రరీలో అమెరికన్ చరిత్రపై జరిగే ఒక విద్వద్గోష్ఠికి అధ్యక్షత వహిస్తారు.

దక్షిణ భారత దేశంలోని తొమ్మిది యూనివర్సిటీల నుంచి 45 మంది చరిత్ర ఆచార్యులు ఈ గోష్ఠిలో పాల్గొంటారని భావించబడుతున్నది. హైదరాబాదులోని అమెరికను చదువుల పరిశోధనా కేంద్రం వారూ అమెరికా సమాచార కార్యాలయంవారూ కలిసి ఈ సెమినారును ఏర్పాటు చేస్తున్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ డైరెక్టరు డి.ఎస్.రెడ్డి స్వాగతోపన్యాసం చేస్తారు. మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయం డైరెక్టరు అబ్రహామ్ ఎం. సర్కిస్సు ఈ గోష్ఠి ప్రారంభ సమావేశములో ప్రసంగిస్తారు. ఉస్మానియా యూనివర్సిటి ఆర్టు, కామర్సు కాలేజీ చరిత్ర శాఖ ముఖ్యాధికారి శ్రీ కాసిం అలీ సజనులాల్ డాక్టర్ నెవిన్సుని సదస్యులకు పరిచయం చేస్తారు.

....—

ఆదాయం పన్ను ముదరా కేసుల శీఘ్ర పరిష్కారం

ఆగస్టు నెల చివరివారంలో

హైదరాబాద్, జులై 20

ఆదాయంపన్ను ముదరా ఇవ్వవలసి ఉన్న సందర్భాలకు సంబంధించి పరిష్కారం కాకుండా ఉండిపోయిన కేసులు శీఘ్రంగా పరిష్కరించాలనే ఉద్దేశముతో ఆంధ్రప్రదేశ్‌లో 1965 ఆగస్టు నెల చివరి వారం 16-8-65 నుంచి 21-8-65వరకు పూర్తిగా ఇందుకు ప్రత్యేకించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆదాయము పన్నుశాఖ ఉద్యోగులందరూ ఈవారం రోజులూ ఇటువంటి కేసులు శీఘ్రంగా పరిష్కరించడానికి కృతనిశ్చయులై, ప్రత్యేకముగా కృషిచేస్తారు. ఇటువంటి కేసులకు సంబంధించిన వారందరూ ఈ అంశము గురించి తమ వ్యవహారాలను ఈ వారంలో శీఘ్రముగా పరిష్కరించుకోవాలని కోరడమైంది.

హైదరాబాదులోని ఆదాయంపన్ను వ్యవహారాల కమిషనరు కార్యాలయం నేడొక పత్రికా ప్రకటనలో ఈ విషయాలు వెల్లడి చేసింది.

....—

శ్రమవీర్ జాతీయ బహుమతుల పథకం

న్యూఢిల్లీ, జులై 20

ఉత్పత్తిశక్తి పెంపుదల, ఉత్పత్తుల వ్యయం తగ్గింపు, పారిశ్రామిక పెంపుదలకు ఉత్తమమైన సూచనలుచేసే పారిశ్రామిక కార్మికులకు జాతీయ బహుమానాలు ఇవ్వడానికి కేంద్రకార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈపథకం పేరు శ్రమవీర్ జాతీయబహుమతుల పథకం.

ఈపథకం ఫ్యాక్టరీలు, గనులు, తోటలు, రేవులలో పనిచేసే కార్మికులందరికీ వర్తిస్తుంది.

అయితే స్వంత సూచనల పథకము గల సంస్థలలోనివారే యీపథకంలో పాల్గొనవచ్చు. ఒక్కొక్కటే 2,000 రూపాయల విలువగల 5 మొదటి తరగతి బహుమతులూ వెయ్యేసి రూపాయల విలువగల 10 రెండవ తరగతి బహుమతులూ, 500 రూపాయలు విలువగల 20మూడవవ తరగతి బహుమతులూ, వీటికితోడు శ్రమవీర్ ధృవపతకము బహూకరిస్తారు.

పరిశ్రమలలో భద్రతను పెంపొందించడానికి జాతీయ భద్రతా వ్రతకాల బహూకరణకు నాలుగు పథకాలు అమలు జరుపుతున్నారు. ప్రమాదాల నివారణ కృషిలో మేనేజిమెంటూ, కార్మికుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ పారిశ్రామిక సంస్థలలో భద్రతను పెంపొందించడమే ఈపథకాల ప్రధాన లక్ష్యము. 1948 ఫ్యాక్టరీల చట్టము వర్తించేటటువంటి ఒక సంవత్సరంలో అంటే జనవరినుంచి డిసెంబరు వరకూ ఓవర్‌టైమ్‌తోసహా, కనీసం 10 లక్షల పని గంటలపాటు పనిచేసిన సంస్థలకు ఈపథకాలు వర్తిస్తాయి.

కేంద్ర కార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వశాఖ కాలూకు ఫ్యాక్టరీల ప్రధాన సలహాదారు ఈఐదు పథకాలనూ అమలు పరుస్తారు ప్రత్యేక సంఘాలు బహుమతులను ఎవరికి ఇవ్వాలో నిర్ణయిస్తారు.

ఈపథకాల వివరాలు. దరఖాస్తు ఫారాలు ఈక్రింది చిరునామాకు వ్రాసి పొందవచ్చు. ఫ్యాక్టరీల ప్రధానసలహాదారు కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వశాఖ. 2-ఎ8, అసఫాలీరోడ్డు న్యూఢిల్లీ.

మొదటి వరుసలోని బహుమతులకు దరఖాస్తులు నిర్ణీత రుసుముతోసహా 1965 ఆగస్టు 15లోగా పంపాలి.

రెండు శాఖలుగా విద్యాశాఖ డైరెక్టరేటు విభజన

హైదరాబాదు, జులై 20

రాష్ట్ర విద్యాశాఖను రెండుగా విభజించి, ప్రాథమిక సెకండరీ విద్యలకు కలిపి ఒకశాఖ కాలేజీవిద్యకు మరొకశాఖను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని అమలుజరుపుటకు విద్యాశాఖ వలసిన చర్యలను తీసుకొంటున్నది,

ప్రభుత్వ కళాశాలలు 26, ఇతర అనుబంధ కళాశాలలు నూరుకుపైగా ఉండటంచేత, కాలేజీ విద్యావిభాగానికి సంబంధించినపని పెరిగిందని, దానిని సమర్థవంతముగా నిర్వహించటానికి ఈ విభజన అవసరమైనదని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు. ఇట్టి విభజనమే మద్రాసు, మైసూరురాష్ట్రాలలో అమలులో ఉన్నదనికూడా వీరు వెల్లడించారు.

కాలేజీవిద్యను అమలుచేసే శాఖాధిపతిని 'ఉన్నతవిద్య డైరెక్టరు' అంటారు. ఇంతవరకూ విద్యాశాఖడైరెక్టరు నిర్వహిస్తున్న ప్రభుత్వ పరీక్షా విభాగాన్ని, గ్రంథాలయాల విభాగాన్ని కూడా వీరి అజమాయిషీకింద ఉంచుతారు.

ఈ విభజనవల్ల రెండుశాఖలమధ్య సమన్వయం ఉండదన్న అనుమానము అవసరంలేదని చెబుతూ, ప్రభుత్వప్రతినిధి, ప్రస్తుతం సాంకేతిక విద్యాశాఖకు ప్రత్యేక డైరెక్టరేటు ఉన్నది. దీనివల్ల విద్యావిధానం దెబ్బతినలేదనిరుజువు అవుతున్నది అన్నారు.

శ్రీ వి. పి. రాఘవాచారి
ప్రకటన

విద్యాశాఖను రెండుగా విభజించాలన్న మంత్రిమండలి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ లెజిస్లేటివ్ కౌన్సిలులో నేషనల్ డెమొక్రాట్సు నాయకులు శ్రీ వి. పి. రాఘవాచారి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి జాబు వ్రాశారు, ప్రాథమికదశనుండి, కాలేజీదశవరకూ ఒకే విద్యావిధానం, దీనిని అజమాయిషీ చేసేందుకు ఒకే పరిపాలనాశాఖ ఉండడం ఉచితమని, వివరిస్తూ శ్రీ రాఘవాచారి ప్రభుత్వనిర్ణయం ఉచితమైనదికాదన్నారు,

ప్రాథమిక, సెకండరీ, కాలేజీవిద్యలు ఒకదానికొకటి సంబంధంలేనివి కాని, అవి ఒకదాని ఉనికికి మరొకటి సాయపడుతున్నాయని వివరిస్తూ, విద్యాశాఖను రెండుభాగాలుగాగాని, మూడుభాగాలుగాగాని విభజించటం వల్ల ఈ శాఖలమధ్య సమన్వయము ఉండదు కనుక విద్యాశాఖను ఒకే డైరెక్టరు అజమాయిషీకింద ఉంచటము ఉచితమని, తాము వ్రాసినజాబులో సూచించారు.

.....

నాల్గు యు. ఎస్. విమానాల కూల్చివేత

ప్యారిస్, జులై 20

జులై 15.16 తేదీలలో ఉత్తర వియత్‌నామ్‌పై అమెరికా జరిపిన దాడులలో నాల్గు యునైటెడ్ స్టేట్సు విమానాలను వియత్‌కాంగ్ గెరిల్లాలు కూలగొట్టారని వవనైనా వార్తాసంస్థ ప్రకటించింది. మరికొన్ని విమానాలకు గూడా ఫిరంగిశాల్పులవల్ల నష్టం కల్గించబడినదని ఈనాల్గు విమానాలు వియత్ టిథన్స్ హోహా, పాన్‌లా రాష్ట్రాలలో కూల్చబడినవని ఈవార్తా సంస్థ విడుదలచేసిన ప్రకటనలోకలదు.

నోటీసు

శ్రీ తికంచంద్ జయిన్‌గారి భార్య శ్రీ నరోజినీదేవిగారు మాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం శ్రీ కల్వకుర్తి బాపయ్య అను వానికి ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా

నీవు "బాపయ్య అండ్ కంపెనీ" పేరుతో వ్యవహరిస్తూ, దానికి యజమానిగావుంటూ, మా క్లయింటుకు సంపూర్ణ హక్కు భుక్తములు కలిగిన హైదరాబాద్ నగరంలోని ఒకటవ నంబర్ వార్డు దోమలగూడాలోవున్న పాత సర్వే నంబరు 188 కొత్త సర్వేనంబర్లు 33, 34లు కలిగిన మార్జినులో ఉదాహరింపబడిన హద్దుల మధ్యస్థమైన 9828 చదరపు గజములు తొమ్మిదివేల ఆరువందల యిరవై ఎనిమిది చ

భవనాలు, నిర్మాణాల పరిశ్రమల్లోని కార్మికులు

పారిశ్రామిక వ్యవహారాల సంఘం సిఫార్సులు

న్యూఢిల్లీ, జులై 20

భవనాలు, నిర్మాణాలు పరిశ్రమకు సంబంధించిన వ్యవహారాలను సమీక్షించే పారిశ్రామికసంఘ సమావేశము కేంద్రకార్మిక, ఉపాధికల్పన శాఖమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతన గత మంగళవారం నాడు యిక్కడజరిగింది. వ్రాస్తుతం వున్న కనీసవేతనాల పెంపుదల వేతనాల రేట్లు, అమలు, అలెండెన్సు కార్డులు వ్రేవేపెట్టేవిషయం, కనీస వేతనాల చట్టంలోని షెడ్యూలులో, ముసాయిదా పథకంలోని నిర్వచనాల దృష్ట్యా చేయదగు మార్పులు మొదలైనవాటిని ఈ సమావేశంలో పరిశీలించారు.

కనీస వేతనాలచట్టం నిర్వహణను సమీక్షించి, రేట్లసవరణ, అమలుపరచడానికి సమర్థమంతమైన యంత్రాంగం నెలకొల్పేవిషయంలో, రాష్ట్రప్రభుత్వాలతోనూ, కేంద్ర కార్మిక సంస్థలతోనూ సంప్రతించి, సూచనలు చేయడానికి కేంద్రకార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వశాఖలో ఒక ప్రత్యేకోద్యోగిని నియమిస్తారని శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

ఈ సంఘంసభ్యులు ఉదహరించిన వివిధ అంశాలను దృష్టిలో పెట్టుకునే, ఆ ప్రత్యేకోద్యోగి సిఫార్సులు చేయగలదనికూడ ఆయనచెప్పారు.

భవన నిర్మాణ పరిశ్రమలో కార్మికుల భద్రత, సంక్షేమం, ఉపాధికల్పనకు సంబంధించిన వివిధ విషయాలకు సంబంధించిన ఒక సమగ్రమైన చట్టం అవసరమని ఈ సమావేశంలో అంగీకరించారు.

కార్మికులభద్రత, కార్మికుల పని పరిస్థితులకు సంబంధించిన పథకాలవిషయంలో స్థూలముగా అంగీకారం కుదిరింది. ప్రత్యేకంగా తలపెట్టిన చట్టం ఫ్యాక్టరీల చట్టం నమూనాలో వుండాలనీ, అయితే పనిగంటలూ, పెట్టుబడులు, యంత్రాలకు వేటికి వేటికి వాడుకచేయాలన్న విషయములో కొన్ని మినహాయింపులకు అవకాశం కల్పించబడింది. కొన్ని ప్రత్యేక పారిశ్రామిక యూనిట్లను ఈ పరతులనుంచి మినహాయించడానికిగాను, చిన్న యూనిట్లను అవసరమైతే విస్తరింపచేయడానికిగాని ఆయావ్రభుత్వాలకు అధికారమిచ్చారు.

పని స్వభావాన్నిబట్టి, గడువును బట్టి, ఉనికినిబట్టి, వాసయోగ్యమైన గుడిసెలను యజమానులు సమకూర్చాలని ఈ సంఘం సిఫార్సుచేసింది. పెద్ద పెద్ద నగరాలలో భవననిర్మాణ కార్మికులకు గృహవసతి కల్పనవిషయంలో, గృహనిర్మాణనిధికి యజమానులు కొంతమొత్తం యివ్వాలనీ, ఆ మొత్తముతో శాశ్వతమైన శిబిరాలు నిర్మించాలనీ, వాటి నమూనాలను, వాటికి వుపయోగించే పరికరాలనూ ఆయా రాష్ట్రప్రభుత్వాలే నిర్ణయిస్తాయని కూడ సిఫార్సు చేశారు.

బదువందలు, అంతకుమించినకార్మికులు పనిచేసేచోట వారి భద్రతనూ, సంక్షేమాన్ని చూడడానికి ప్రత్యేక వేర్వేరు ఉద్యోగులను నియమించాలనీ, వీలయినచోట్ల ఒకేఉద్యోగి రెండు బాధ్యతలను నిర్వహించాలని ప్రమాద రక్షణ భీమావిధిగా వుండాలనీ ఈ సంఘం సిఫార్సుచేసింది.

ఇంజనీరింగు నిర్మాణాలలో పనిచేసే కార్మికుని నిర్వచనాన్ని సంరక్షణ, పునాదులు పనిచేసే కార్మికులను కూడ చేర్చడానికి విస్తృత పరచాలని కూడ ఈ సంఘం సూచించింది.

వారానికి ఒకరోజువుండే శలవు దినానికి వేతనం వేరుగా యివ్వాలని కార్మికప్రతినిధులు కోరారు. కార్మికుల ప్రతినిధులూ, యజమానులప్రతినిధులూ వెల్లడించిన అభిప్రాయాలను కేంద్ర కార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వశాఖ పరిశీలించి ఒక నిర్ణయం చేయాలని అంగీకరించబడింది.

పెద్దపల్లిలో యువజన సంఘం ఏర్పాటు

పెద్దపల్లి, జులై 20

ది. 12-7-65 ఆదివారము రోజున కరీంనగర్ జిల్లా పెద్దపల్లి పట్టణ యువకుల సమావేశము శ్రీ పి. వెంకటేశం గారి అధ్యక్షతలో జరిగినది.

ఈ సమావేశములో స్థానిక సంస్థల మంత్రిగారైన శ్రీ ఆలపాటి వెంకట రామయ్య మరియు ప్రఖ్యాత కార్మిక నాయకులైన శ్రీ టి. బి. విఠల్ రావు గార్ల మరణాలకు సంతాప సూచకముగా కొన్ని నిమిషములు మౌనము వహించటము జరిగినది.

శ్రీ ఎస్. నంజయ్యగారు యువజనుల కర్తవ్యాలపై మాట్లాడినారు. పట్టణాభివృద్ధి తదితర సమస్యలపై యువకులు చర్చించారు.

ఈక్రింది వారితో తాత్కాలిక యువజనసంఘము ఏర్పడినది.

సభ్యులు: శ్రీ పి. వెంకటేశం, ఆర్. రాజయ్య, కె. పాపయ్య, సి. హెచ్. నర్సింగరావు, శేషయ్య, కె. రాజయ్యగార్లు, కన్వీనర్‌గా శ్రీ సి. హెచ్. నర్సింగరావుగారిని ఎన్నుకున్నారు.

.....

ఆత్మ హత్య

యెల్లారెడ్డి, జులై 20

తాలూకా యెల్లారెడ్డిలో కళ్యాణిపేట్ గ్రామమందు తేది 11-7-65 నాడు సుమారు 5 గం॥ సాయంకాలం ఎర్ల యెంకవ్వ అనే పద్మశాలి స్త్రీ వయస్సు 16 సంవత్సరములు తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మరణించెను.

ఈమె తనఇంటో జరిగిన కలహమునకు ఆత్మహత్య చేసుకొనుటకు పూనుకొనెనని తెలియుచున్నది. ఈవార్త తెలియగానే శ్రీ యం. యస్. ఏ. అన్సారి సబ్ ఇన్స్పెక్టర్ పోలీసుగారు అస్థలమునకు వెళ్ళి పంచనామా చేసి పోస్టుమార్టం కూడా జరిపివారు దర్యాప్తు కొనసాగించుచున్నారు.

కిరసనాయిలు దుకాణములపై పోలీసులదాడి

గద్వాల జులై 20

గద్వాలయందు, శాల్ చెక్కు కంపెనీ ఏజెంటు పర్మాల భీమన్న, బర్మాషెల్ ఏజెంట్, నర్సింగ్ ప్రసాద్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఏజెంట్, బి. సుధాకర రెడ్డిగార్ల కిరసనాయిల్ దుకాణములందు, కిరసనాయిల్ స్టాకు చూపు బోర్డులుగాని, వెలనుచూపు బోర్డులుగాని లేక పోవటమేగాక, కిరసినాయిల్ బ్లాక్ మార్కెట్ నందు అమ్ముచున్నారని తెలిసి, గద్వాలస్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ బాలాజీరావుగారు ఆదుకాణములపై వెంటనే దాడిచేసి, కిరసనాయిలు అమ్ముచారలను పట్టుకొని, 1962 డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ సెక్షన్ 125 కింద ప్రాసిక్యూటు చేసిరి, గద్వాల స్థానిక ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు, వీరికి ఒక్కొక్కరికి 50రూపాయలు జరిమాన విధించిరి. జరిమాన కట్టనిచో రెండువారములు జయిలు శిక్ష విధించిరి.

హిందీ మహా విద్యాలయం

హైదరాబాద్, జులై 20

ది. 8-7-65న దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్ర అధ్వర్యమున హైదరాబాదులో నడచుచున్న హిందీ మహా విద్యాలయములో ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి కార్యదర్శి శ్రీ సి. వి. చారిగారి అధ్యక్షతన జరిగినసభలో డా॥ ఓంప్రకాశ్ గుప్తగారు కమ్యూనిజం - సోషలిజం -గాంధీయిజాన్ని గురించిహిందీలోఉపన్యసించిరి. మానవ సమాజములో ప్రభుత్వ వ్యవస్థ ఏర్పడిన నాటినుండి ఏ విధముగా పరిణామము పొందుతూ వచ్చినదో చెప్పి యీనాడు ప్రపంచములో వివిధ దేశాలలోని రాజకీయ వ్యవస్థలు వాటి చరిత్రను సవివరముగా తెలిపి ఏనాటికైనా గాంధీగారి సిద్ధాంతాలే ప్రపంచ మానవాళికి శాంతి సౌఖ్యాలను ప్రసాదించుతాయని ఉద్ఘాటించిరి. విద్యాలయ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాధాకృష్ణమూర్తిగారి ధన్యవాదాలతో సభ ముగిసినది.

నెబ్సాండ్ దీవిలో ఏకాంతవాసం

హేంబర్గు "రాబిన్సన్ క్రూసో" కథ

హేంబర్గు, జులై 20

హేంబర్గుకు అనతి దూరములోనే వున్నది. ఎల్బ్ నది. ఆ నదిలో ఒక చిన్న దీవి. ఆధునిక రాబిన్సన్ క్రూసో అనదగిన ఒక వ్యక్తి యీ దీవి మీద 50 ఎకరాల భూమిని "స్వర్గధామం" గా మార్చుకొంటూ, ఏకాంతజీవనము ప్రశాంతంగా గడుపుతున్నారు. ఇలా గత ఇరవై సంవత్సరాలుగాజరుగుతూ వచ్చింది. అక్కడికి సమీపంలోనే నగరపు నాగరికత, ఆధునిక జనజీవనమూ తత్త్వాలు చైతన్య ప్రపంచమైయ మారిపోతున్నప్పటికీ, యీ వ్యక్తి ఆచార వ్యవహారలలో కించిత్తయినా మార్పు రాలేదు. ఆ మధ్య, మూడు సంవత్సరాలక్రితం అతనా చిన్నదీవి తుఫానుకు గురి అయి, ప్రమాద పరిస్థితిలో పడ్డప్పటికీ, అతని నివాసం మాత్రం నిశ్చలముగానే వుండింది.

నెబ్సాండ్ అని పిలవబడుతున్న ఈ చిన్న దీవిని ఆటపెట్టుకొని వున్న ఈ వ్యక్తి ఒకప్పటి ఇంజనీరు. ఇదే వృత్తిలో వుండేవారు.

అతనిలో ఇంతటి వైరాగ్యం భావటానికి రెండవ ప్రపంచ యుద్ధమేకారణమని చెవుతూవుంటారు. ఈ యుద్ధంలో జరుగుతున్న వినాశకాండ, దారుణాలుచూసి తన వృత్తి, తద్వారా తయారయిన అంశాలూ, యిలా బలి అయిపోవటం అతన్ని ఎంతగానోబాధించాయి. వెంటనే బాన్ వాటర్ వేస్ బ్యూరో వారిని సంప్రదించి ఎల్బ్ దీవిని అద్దెకు పుచ్చుకొన్నాడు. పుష్కలాలన్ని, ప్రతిభను వృథా చేయటం ఇష్టంలేక అతను వ్యాపారాన్ని ప్రారంభించాడు. రకరకాల కొయ్య సామానులు. ఇతర పరికరాలు తయారుచేసి విక్రయిస్తూ వుండేవాడు. విక్రయించటము అంటే నీటిమార్గాన తన సరకులను ఇతర ప్రాంతాలకు చేరవేస్తూ వుండేవాడు. ఇంతలో 1948 లో కరెన్సీ సంస్కరణలు కొన్నివచ్చాయి. ధనానికి వుండే విలువల్లో యెంతో మార్పు వచ్చింది. కలప వ్యాపారంలో ఇతని అవశ్యకత కూడా బాగా పెరిగిపోయే సరికి, గెర్హార్టు వ్యాపారము, వస్తువుల ధరలూ ఆకాశాన్ని అంటాయి.

హేంబర్గు పరిసర ప్రాంతాలలో నెబ్సాండ్ యెంతో అందమైనది. ఇక్కడ అందచందాలను వెదజల్లే ఆకర్షణీయమైన ప్రదేశాలు ఎన్నో వున్నాయి. ప్రకృతి సంరక్షక విభాగము వారు కూడా యీ దీవిలో ఆసంఖ్యాకంగా పెరిగాయి. ఫలితంగా, ఈ దీవి ప్రదేశం రెట్టింపయింది. ఆ సమయంలోనే యీ దీవిని గెర్హార్డుజాప్ కు సమర్పించి ఆయన్ను "దీవిరక్షకులు" గా ప్రభుత్వం వారు చేశారు. ఈ అవకాశంకోసమే ఆయన ఎదురుచూసే వారేమో!

తనకృషినీ, తన ప్రతిభనూ వ్యక్తం చేయగల కొన్ని పథకాలను ఆయనే స్వయంగా రూపొందించారు. నెబ్సాండ్ అభివృద్ధికి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. సంవత్సరాల తరబడి నీటితో కప్పివేయబడిన యీ దీవిని చాలా సహజసిద్ధము చేసేందుకు, ప్రకృతిదృశ్యాలు ఎక్కువచేసేందుకు మరికొన్ని చెట్లను ఆదనముగా వేయవలసి వచ్చింది. ఈ విధంగానే జాప్ కు రకరకాలచెట్లతో పరిచయము అయింది. త్వరలో ఆయన వృక్షశాస్త్రజ్ఞులు కూడా కాగలస్థితి ఏర్పడింది. మొత్తం మీద యీఏకాంత జీవి జీవితంలో కొత్తదనం, థ్రిల్ మూ ప్రవేశించాయి.

ఇలా మరికొన్ని సంవత్సరాలు గడిచాక నెబ్సాండ్ దీవికి ఒక వారసురాలు జన్మించింది. అంటే, ఆమె గెర్హార్డు జాప్ కుమార్తె అన్నమాట- పేరు జుట్టా. ఇప్పుడు యీయన సతీసమేతముగా యీ దీవిలో వుంటున్నారు.

1962 లో ఆ ప్రాంతమంతాతుఫానుకు గురిఅయింది. పల్లపుప్రాంతాలు మిట్ట ప్రాంతాలు అన్నీ మునిగిపోయాయి. తలదాచు కొనేందుకు గెర్హార్డు తన కుమార్తెతో సహా చిన్న బోటులో హేంబర్గు చేరుకున్నారు. ఒకటి రెండు రోజుల అనంతరం తిరిగి వచ్చినప్పటికీ, ఆ దీవి పున ప్రాంతంలో పెద్దపెద్ద చెట్ల తలలు తప్పమరేమీ కనిపించలేదు, అంతకన్నా బాధాకరం ఏమంటే శ్రీమతి ఎల్సాజాప్ యీవరదలకు బలి అయిపోయింది. మళ్ళీ యీనాడు మూడు సంవత్సరాల వ్యవధి అనంతరం తండ్రీ కూతుళ్లు, తిరిగి అదే దీవిలో భవనాన్నొకదాన్ని నిర్మించుకొని వుంటున్నారు.

వచ్చే సంవత్సరాలలో యీ దీవిని ఇంకా అభివృద్ధి చేయబోతున్నారు గనుక జాప్ కు ఎక్కువపనే వుంటుంది. కూతురు సంరక్షించే భారం ఆయనకు తప్పిపోతుంది- కారణం మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. (యు.పి.ఎస్.)



హైదరాబాద్-ఎ

గురువారం జులై 21

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (విజయవాడనుండి కిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తిపాటలు), 7-30 వాద్యకదంబం, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె, 8-30విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 ప్రసార సమాప్తి.

మ॥12-30కార్మికుల కార్యక్రమం, 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30 చిత్రసీమ, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-30మునీర్ భటూన్, 2-30ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె, 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసు నుండి కిలే), 8-30 ఢిల్లీనుండి కిలే, 8-45 సారంగి,నిలయ విద్వాంసుడు, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము 'మన్ కీ లహరేం' (తెలుగు), 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (8355 కిలోసై)

(హైదరాబాద్ మాతమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాతమే)

మ॥ 11-45 హైదరాబాదు ఎ వలె, 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 ఐ. భువనేశ్వరి, 1-30హైదరాబాదు ఎ వలె, 2-10 ఐ. భువనేశ్వరి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి కిలే), 8-30 ఢిల్లీ నుండి కిలే, 8-45 లలిత సంగీతము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీనుండి కిలే, 9-25 విరామ సంగీతం, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (హైదరాబాదు నుండి కిలే), 10-30అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగం, 7-30 కె. కణ్ణన్: వేణువు, 8-00 అం-వా 8-15 ప్రాంజలి, 8-30 లోకాసత్యవాణి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలితసంగీతం, 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05వీణ నిలయవిద్వాంసుడు, 12-15వార్తలు-వాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు నుండి కిలే) 1-00 కె. కణ్ణన్: వేణువు, 1-30 గానసుధ, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 గ్రామస్థులకార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి కిలే), 8-30 ఢిల్లీ నుండి కిలే, 8-45 లలిత సంగీతము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీనుండి కిలే, 9-25 విరామ సంగీతం, 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము (హైదరాబాదు నుండి కిలే), 10-30అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

4 వ సంయుక్త వారం

మహిపత్రా షాన్ సమర్పించు:

పూర్ణిమ

తా: మీనాకుమారి, ధర్మేంద్ర, అనితాగుహ, నజీర్ హుసేన్. దుర్గాఖోటె, ప్రవీణ్ చౌదరి, కాల్లు, మహమూద్.

నౌరంగ్ - హైదరాబాద్ మినర్వా - సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

భింగల్ పంచాయతి సమితిలో "కుటుంబ నియంత్రణ"వారం

భింగల్, జులై 20

15-7-1965 రోజున నిజామాబాద్ జిల్లాలోగల పంచాయతిసమితి భింగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో 11 గంటలకు కుటుంబ నియంత్రణ యొక్క శిక్షణకు పంచాయతి సమితి భింగల్ మేనేజర్ శ్రీ కె. నారాయణ గారు ప్రారంభోత్సవం జరిపిరి. అటుపిదప పంచాయతిసమితి సభ్యుడు శ్రీ టి. బ్రహ్మయ్యగారు సమావేశమునకు అధ్యక్షత వహించిరి.

భింగల్ ఆరోగ్య కేంద్రం యొక్క మెడికల్ ఆఫీసర్ శ్రీ అనంత రెడ్డి "కుటుంబ నియంత్రణ" ప్రాముఖ్యమునుగురించిఉపన్యసించిరి. శ్రీ గోసాల కృష్ణయ్య ప్రధానోపాధ్యాయులు భింగల్ గారు ఉపన్యసించిరి.

ఈ సమావేశమునకు పంచాయతి సమితి విస్తరణాధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, పోలీసు సబ్ ఇన్స్పెక్టరు హాజరయిరి.

శ్రీ అనంతరెడ్డి మెడికల్ ఆఫీసర్ గారి కృతజ్ఞతతో సభ ముగిసింది.

20 వ వారం

రీగల్ - హైదరాబాద్ అమర్ - చిలకలగూడ

ఆటలు: 6-00, 9-30.

23-7-65 శుక్రవారం నుండి ప్రారంభం

అన్నపూర్ణావారి అత్యుత్తమ సాంఘిక చిత్రం:

తోడికోడళ్ళు

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు. నిర్మాణం: డి. మధుసూధనరావు

తా: ఎ. నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, జగ్గయ్య, రేలంగి, సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం.

ప్యారడైజ్ - సికింద్రాబాద్

—నవయుగ.

8 వ సంయుక్త వారం

నేడే చూడండి!

సురేష్ పిక్చర్స్

ప్రతిజ్ఞాపాలన

దర్శకత్వం: పి.యస్.రావు....నిర్మాత: D.రామానాయుడు

కమల్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—వాణి రిలీజ్.

నేడే చూడండి! నేడే చూడండి!

జగపతి పిక్చర్స్

అంతస్తులు

దర్శకత్వం: వి.మిద్దుసూదనరావు...నిర్మాత: వి.రాజేంద్రప్రసాద్, B.A.,

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణి రిలీజ్

4 వ సంయుక్త వారం

గౌరి ప్రొడక్షన్స్:

ఆకాశరామన్న

దర్శకత్వం: జి. విశ్వనాథం. సంగీతం: కోదండపాణి.

తా॥ కాంతారావు, రాజనాల, రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి, మీనాకుమారి.

అశోక్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 5-45, 9-15

2వ వారం మార్కండేయ - వరంగల్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

లూప్—కొత్త, సౌకర్యవంతమయిన, ఉచిత కుటుంబ నియంత్రణ విధానము. మీకు సమీపంలోగల కుటుంబ సంక్షేమ నియంత్రణ కేంద్రంనుండి తెలుసుకోండి.

నేడే చూడండి నేడే చూడండి

దీపక్: హైదరాబాద్
నటరాజ్: సికింద్రాబాద్
శ్రీనివాస్: వరంగల్
అశోక్: నిజామాబాద్
ప్రభాత్: ఖమ్మంమెట్టు

రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

చలనచిత్ర సహాయతాపథకం:

'డా॥చక్రవర్తి', 'కిలుబొమ్మలు', 'గుడిగంటల' కుబహుమతులు

సదరన్ ముమీటోన్ స్టుడియోస్‌కు 2న్నర లక్షలు, శ్రీ ఎల్.వి.ప్రసాద్‌కు 5లక్షలు ఋణం

(మా విలేఖరి)

హైదరాబాద్, జులై 20

అన్నపూర్ణావారు నిర్మించిన "డాక్టర్ చక్రవర్తి" చిత్రం 1964 లో ఉత్తమతెలుగుచిత్రంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికచేసింది. నగరంలో స్టుడియోల నిర్మాణానికై శ్రీ ఎన్. వి. ప్రసాద్ (మద్రాసు) కు 5 లక్షలు, జహన్నుమాలో స్టుడియో నిర్మాణం కొనసాగిస్తున్న సదరన్ ముమీటోన్ సంస్థకు 2న్నర లక్షలు ఋణాలుగా ఇవ్వడానికి నిర్ణయించబడింది.

1964 జనవరి 2 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చలన చిత్రసహాయతా పథకం మేరకు ఈనిర్ణయాల్ని ఈవేళ విలేఖరులగోష్ఠిలో రాష్ట్ర సమాచారమంత్రి శ్రీ వి.వి. గురుమూర్తి వెల్లడించారు.

1964లో నిర్మించిన ఉత్తమతెలుగు చిత్రాల ఎంపిక నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటుచేసిన త్రిసభ్య సంఘం సిఫార్సుల్ని రాష్ట్రప్రభుత్వం పూర్తిగా ఆమోదించింది. ఛీఫ్ జస్టిస్ శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ కాపి భట్టాచార్యులు, రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టరు (శ్రీ నార్ల వేంకటేశ్వరరావు) అస్వస్థతవలన రాజాలక పోయారు. త్రిసభ్య సంఘంగా వ్యవహరించారు ఉత్తమ చిత్రంగా ఎన్నికైన "డాక్టర్ చక్రవర్తి"కి రాష్ట్ర స్వర్ణనంది బహుమానం, నిర్మాత (శ్రీ డి. మధుసూదనరావు) కు 10 వేలు, దర్శకుడు (శ్రీ ఆదుర్తి సుబ్బారావు) కి 4 వేలు నగదు బహుమతులు ప్రభుత్వం అందజేస్తుంది. రెండవ ఉత్తమ చిత్రముగా హైదరాబాద్ మూవీస్ వారి "కిలుబొమ్మలు" నిర్ణయించబడింది. రజతనందితోపాటు దీని నిర్మాత (శ్రీ పి. గంగాధరరావు) కు 8 వేలు, దర్శకుడు (శ్రీ సి. ఎస్. రావు) కు వెయ్యి రూపాయలు నగదు బహుమానాలివ్వబడుతాయి. మూడవ ఉత్తమచిత్రంగా ఎన్నికైన రాజలక్ష్మి వారి "గుడిగంటలు" చిత్రానికి కాంస్యనంది, నిర్మాత (శ్రీ నహతా), దర్శకుడు (శ్రీ వి. మధుసూదనరావు) లకు 'ముమెంటోలు' అందజేస్తారు. పోటీకి 10 చిత్రాలు గా అందులో ఒకటి 1963 లో నిర్మించినదైనందున స్వీకరింపబడలేదు. డాక్యుమెంటరీ చిత్రాల పోటీకై మూడు ఎంట్రీలు వచ్చాయి గాని ఏదీ బహుమతికి అర్హమైనదిగా లేదని త్రిసభ్యసంఘం తెల్పింది. ఉత్తమ కథారచయితలకు ఇవ్వనుద్దేశించిన రెండు బహుమతులు కూడా ఎవ్వరికీ సిఫార్సుచేయబడలేదు. ఎన్నికైన చిత్రాల్లో నటించిన నాయకీ నాయకులకు కూడా ముమెంటో లివ్వబడుతాయి. ఈబహుమతి ప్రధానోత్సవానికి రాష్ట్రప్రభుత్వం త్వరలో తేదీ నిర్ణయిస్తుంది.

బహుశాలంగా నిర్ణయించబడకుండా ఉండిపోయిన స్టుడియో నిర్మాణ సహాయతా నిర్ణయాలు కూడా నేడు మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ప్రకటించారు. జహన్నుమాలో స్టుడియోలు నిర్మిస్తున్న సదరన్ ముమీటోన్ సంస్థవారికి 2 న్నరలక్షలు ఋణం ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. (నగరంలోని శ్రీ సారథీ స్టుడియోస్‌లో 2 న్నర లక్షలఋణము నిర్ణయం ఈవరకే ప్రకటించబడింది). మరో స్టుడియోనిర్మాణానికై శ్రీ ఎల్. వి. ప్రసాదు (మద్రాసు) కు 5 లక్షలు ఋణం యివ్వడానికి రాష్ట్రం నిర్ణయించింది.

బేరా బొగ్గు గనిలో ఇద్దరుకార్మికుల మృతి

ధన్‌బాద్, జులై 20

బేరా కాలరీలో భూగర్భపు ట్యూనల్ పని చేస్తున్న ఇద్దరు కార్మికులు చనిపోయారని అచ్చట కార్మికుల మావాన్ యూనియన్ వారు పీల్చడమువల్ల మృత్యువు సంభవించినదని తెలుస్తున్నది. ఈ బొగ్గు గనిలో దాదాపు వెయ్యి మంది కార్మికులు పని చేస్తున్నారు. దీనిలో నెలకు పదివేలటన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది.

ధాన్యం దోపిడి

ఘాంఘీర్, జులై 20

యిక్కడికి ఇరువది మైళ్ళ దూరములో గల మారిన్మార్ గ్రామములో ఒక ధనిక వ్యవసాయ దారుని ఇల్లును దాదాపు వందమంది సాయుధులయిన గ్రామస్థులు దోచి 75 మణుల ధాన్యాన్ని మూడు వేల నగదును అపహరించారు.

కచ్ ఒప్పందానికి గుజరాత్ నిరసన తెలుపలేదని శ్రీనందా

అహ్మదాబాద్, జులై 20

పాకిస్తాన్‌తో భారత ప్రభుత్వము చేసుకొన్న కచ్ ఒప్పందంపట్ల గుజరాత్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలిపిందనేవార్త అసత్యమని నిన్న కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఖండించారు.

దింగ్‌సురాయ్ ప్రాంతంలో పాకిస్తాన్ దళాల కాపలాపట్ల గుజరాత్ ప్రభుత్వం వ్యతిరేకించిందనే వార్తల గురించి పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నకు శ్రీ నందా పై జవాబు ఇచ్చారు. రాష్ట్రాలు, వ్యక్తులు ఒక సమస్యపై ఏమిభావించినా జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు అందరు అంగీకరించవలసిందేనని ఆయన అన్నారు. అక్కడేవున్న గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బలవంతరాయ్ మెహతా హోం మంత్రి అభిప్రాయముతో ఏకీభవించారు.

శ్రీ నందా నిన్న రెండుగంటల పాటు ముఖ్యమంత్రి తదితరులతో చర్చలు జరిపిన తర్వాత పై ప్రకటన చేశారు. ఈ నెలాఖరులో గుజరాత్‌కు కొత్త గవర్నర్ నియామకం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈనెల 31కి ప్రస్తుత గవర్నర్ మెహదీనవాజ్ జంగ్ పదవీ విరమణచేసి విశ్రాంతితీసుకుంటున్నారు.

బ్రహ్మపుత్ర వరదలు

150 కుటుంబాలు నిరాశ్రయులైన వైనం

గౌహతి, జులై 20

బ్రహ్మపుత్రనది పుష్కలంగా మొన్న గోలపురా నగరంపైకి విరుచుకపడింది. ఫలితంగా 150 కుటుంబాలు నిరాశ్రయముపోయాయి. ఈ వరదవల్ల నగరములోని మిగతా ప్రాంతాలుకూడా క్రమంగా ముంపునకు గురిఅవుతున్నాయని గోలపురాలోని శాసనసభ్యులు వెల్లడించారు.

వరదబాధితులకు సహాయం చేసేందుకు 90 లక్షల రు. లను ప్రభుత్వము మంజూరుచేసింది. వరదకు గురిఅయిన ప్రాంతాలకు తగినసహాయం లభిస్తుందని అస్సాం ఆర్థికమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ప్రజలకు హామీ ఇచ్చారు.

విల్సన్ భారత సందర్శన వాయిదా

లండను జూలై 20

బ్రిటిషు ప్రధాని హెరాల్డ్ విల్సన్ ఈ యేడు భారతదేశం పాకిస్తాను మలేషియా దేశాలలో పర్యటించాలనే తన కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారని బ్రిటిషు అధికారులు నిన్న ప్రకటించారు.

విల్సను సెప్టెంబరులో తన పర్యటనను ప్రారంభించ వలసింది కాని పార్లమెంటు ఇంక ఇతరపనుల నొత్తిడివల్ల వచ్చే సంవత్సరానికి పర్యటనను వాయిదా వేసుకున్నట్టు తెలుస్తున్నది.

పాకిస్థాన్ గూఢచారి ముఠా పట్టుబడి

శ్రీనగర్, జులై 20

కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖ సమీపంలోగల కాలబ్ లోయలో పని చేస్తున్న పాకిస్థాన్ గూఢచారి ఒకరు గతవారం వైర్‌లెస్ ఆపరేటస్ యుక్తంగా పట్టుకొనబడినాడు. ఈ గూఢాచారి ముఠాలోని ఇతర సభ్యులకై అన్వేషించడం జరుగుతున్నది.

నగరంలో నేడు

అమెరికాలోని కాంటినెంటల్ ప్రెస్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ రసెల్ విల్స్ నేటిసాయంత్రం 6 గంటలకు ప్రెస్‌క్లబ్‌లో స్థానికపత్రికారచయితల సమావేశంలో ప్రసంగిస్తారు.

బహిరంగ ప్రకటన

నాళ్ల యింట్లు కీర్తిశేషులైన సన్ రక్‌జంగ్ వారసులు 1. పేరా భాజా మొహియుద్దీన్ మరియు 29 మంది ఇతరులు, హైదరాబాద్, హిమాయత్ నగర్‌లోని ఇంటి నెం: 3-6-227, నివాసి శ్రీ వీరారెడ్డిగారి కుమారుడు శ్రీ కె. ఆర్. రాఘవరెడ్డిగారు పర్వరచిన ఎస్టేట్ మొత్తములో 65 %కు వారి మామూలు పవర్ ఆఫ్ అటార్నీలుగా వున్నారు.

ఆసఫ్‌నగర్, కోఠాపేట, జమిస్తాన్‌పూర్‌లలోగల స్థిర చరాస్తుల తిరిగి సొందే అవసరమునకు, అమ్మకంతోసహా ఇతర అన్నివిధములైన చర్యలు ప్రాతినిధ్యం, వ్యవహారములు మరియు బాకీలు, ఆక్షేపణలు, నష్టపరిహారములు డిపాజిట్లు మొదలగు అన్నివిధములైన చర్యలు నిర్వహించుటకు పైక్లయింట్లను నియమించియున్నారు.

ఏవిధంగానైనా పైప్రాతినిధ్యమునకు నాళ్ల యింటు తప్ప ఇతరులు ఎవ్వరు లేరనియు ఎట్టిఅధికారము లేదనియు ఇందుమూలమున తెల్పనైనది.

జి. వేదాంత రావు
బి. ఎస్. సి. ఎల్. ఎల్. ఎమ్.
అడ్వొకేట్,
4-3-410, తూర్పుబజార్
హైదరాబాద్, 19-7-65

సెంట్రల్ రైల్వే
టెండర్

కాసర్ స్టేషన్ నుండి లైసాబాట్ పబ్లిక్ (సికింద్రాబాద్ డివిజన్) మధ్య గుడ్స్ అండ్ పార్సిల్స్ తీసుకొనివెళ్ళే పనికి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే, న్యూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసెస్, బిల్డింగ్, బొంబాయి వి. టి. వారు 16-8-65 సా॥ 15-0 గం॥ వరకు సీల్డుటెండర్లు కోరుచున్నారు.

టెండర్ పరిశీలించుటకు తగిన నిబంధనలు మరియు గెలుపొందిన టెండరుదారునే అగ్రిమెంటు కుదుర్చుకునే ఫారంతో నిర్ణీతఫారం డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సికింద్రాబాద్ వారి కార్యాలయంలో పెట్టుకు రు. 2/- చెల్లించి 9-8-1965 సా॥ 15-0 గం॥ వరకు పొందవచ్చును ఈ పైకం వాపసు యివ్వబడదు.

"ఎ" షెడ్యూల్‌లో పేర్కొన్నట్టి కావలసిన వాటితో భాగం చేయుటలో పార్సిల్స్ మరియు గుడ్స్ తీసుకొని వెళ్ళుటకు గల రేట్లను తప్పని సరిగా పేర్కొనవలెను.

టెండర్ ఫారంవెంట ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికేట్ తప్పని సరిగా జతపరచి పంపవలెను. లేని యెడల టెండర్లు పరిశీలించబడవు.

టెండర్లు కవర్లలో వుంచి సీలుచేసి కవరుపైన "కాసర్ స్టేషన్‌చే సప్లయి చేయబడినవి పబ్లిక్ తీసుకొని వెళ్ళుటకు టెండర్లు" అని పేర్కొని, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్, సెంట్రల్ రైల్వే న్యూ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసెస్ బిల్డింగ్ బొంబాయి వి. టి. అడ్రసుకు తిరుగు రసీదుతో రిజిష్టర్డు పోస్టుద్వారా పైవారి కార్యాలయానికి 16-8-1965 సా॥ 15-0 గం॥ వరకు అందునట్లు పంపవలెను.

టెండర్లు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ కార్యాలయం, సెంట్రల్ రైల్వే, బొంబాయి వి. టి. యందు 16-8-65 సా॥ 16-0 గం॥ తెరవబడును. టెండర్ దార్లు లేక వారి ప్రతినిధులు టెండర్లు తెరచే సమయములో హాజరుకావచ్చును.

ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్స్
టెండర్ నోటీస్

ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్స్ అండ్ మెస్‌కు 1-8-1965 నుండి 31-7-1966 ఒక సంవత్సరమునకు (1) కిరాణ, (2) వంట చెరకు సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

"సప్లయి నిబంధనలు" మరియు డిపాజిట్ల మొత్తములతోగల టెండర్ రేట్ ఫారములు చీఫ్ వార్డెన్, హాస్టల్స్ అండ్ మెస్ కార్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీ నుండి పనిరోజులలో ఉ॥ 10-30 నుండి సా॥ 2-00 గం. మధ్యన ప్రతి అంశమునకు విడిగా ఫారమునకు రు. 8/- చెల్లించి పొందవచ్చును.

అసిస్టెంట్ చీఫ్ వార్డెన్

నేడే చూడండి నేడే చూడండి

కలకత్తా, ఢిల్లీ, తూర్పు పంజాబ్‌లో పూర్వపు రికార్డుల అధిగమించినది....
అధికవర్షాలు కురుస్తున్నప్పటికి జంటనగరములోని ప్రేక్షకుల నాకర్షించుచున్న చిత్రం.

ఎస్. బి. ఫిల్మ్స్ వారి:

ఏక్ సాల్ పహిలే

దర్శకత్వం: ధరంకుమార్ సంగీతం: సి. అర్జున్

రాయల్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు అప్సర- కారంగాబాద్

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్.

23-7-65 శుక్రవారం మ॥ 12-30కు గొప్ప విడుదల

పరాకాష్ఠప్రాయంతో ఉప్పొంగిన హృదయాలను సమాజంలోని మూఢనమ్మకాలు మంత్రముగ్ధులజేసినవి.— మానవత్వపు విశేషాలు ఉద్రేకాన్ని కలిగించే సన్నివేశాలుగల వినోదరస చిత్రం.

షహీన్ ఆర్ట్ సమర్పించు:

* షగూన్ *

దర్శకత్వం: నాజర్. పాటలు: సాహిర్. సంగీతం: ఖయూమ్.

తా: వహీదా రెహమాన్, కమల్ జిత్, చాంద్ ఉస్మాని, అచలసహదేవ్, లలితరాజ, నజీర్ హుసేన్, నానాపాల్సికర్, మాస్టర్ ప్రదీప్, రాజ్‌దీప్.

లిబర్టీ-బషీర్‌బాగ్, హై' ప్రకాష్-మంగల్‌హాట్, హై'

జులై 23 శుక్రవారంనుండి 25 ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: మ॥ 12-30, 3-30, 6-30, 9-30

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్.

23-7-65 శుక్రవారం ఉదయం 11-00 గంటల ఆటతో గొప్ప ప్రారంభం

విజయ రాజీ ఫిల్మ్స్:

"ముగ్గురమ్మాయిలు మూడు హత్యలు"

తా॥ ఎం. జి. ఆర్., సావిత్రి, నంబియార్, రాజసులోచన, ఎం. ఆర్. రాధ, రాగిణి, నగేష్.

దర్శకత్వం: యోగానంద్ నిర్మాత: కృష్ణమ్‌రాజు సంగీతం: కె. వి. మహదేవన్

రీగల్ హైదరాబాద్, హై'బాద్ అలంకార్ సికింద్రాబాద్

3 ఆటలు: 2-30, 6-00, 9-30 | రోజు 4 ఆటలు: ఉ॥11-0, 2-30, 6-0, 9-30

మరియు శ్రీనివాస్‌మహల్ ఖమ్మం లక్ష్మి రామవరం

—వాణి రిలీజ్

24-7-65 శనివారం ఉ॥ 11-00 గంటల ఆటతో జంటనగరాలలో ప్రారంభం

సాగర్-హైద్రాబాద్ అంజలి-సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు లక్ష్మి-వరంగల్ అశోక్-నిజామాబాద్

"ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి! - ఇల్లాలే ఈ జగతికి జీవన జ్యోతి"

అనాదిగా స్త్రీజాతియొక్క పవిత్రతను గుర్తించి, స్త్రీని దేవతామూర్తిగా ఆరాధించిన ఘనత ఒక్క భారతదేశానికే దక్కింది

మానవత్వపు మమతలు, ఘనతలు, చింతలు, వినోదాలతో కుటుంబాలకు సంతోష సంభ్రమాలనందించే ఉత్తమ కళాఖండం —

పద్మనాభం సమర్పించు
రేఖా అండ్ మురళీ ఆర్ట్స్:

దేవత (తెలుగు)

తా॥ ఎన్.టి.రామారావు. సావిత్రి, పద్మశ్రీ నాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి (ఝాన్సి ది డాగ్) వంగర, రాజబాల

సంగీతం: ఎస్. పి కోదండపాణి దర్శకత్వం: కె. హేమాంబరధరరావు నిర్మాణం: బి. పురుషోత్తం

వాణి రిలీజ్

Edited, Printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd. Golkonda Printing Press, Hydrabad (A)